# సూర్య

దినపత్రిక

www.suryaa.com

## ఉమ్మడి వరంగల్

హన్మకొండ, వరంగల్, జనగామ, మహబూబాబాద్, జయశంకర్ భూపాలపల్లి, ములుగు

బుధవారం | 22 | జనవరి | 2025 | పేజీలు : 21




## మల్టీ లెవెల్ మార్కెటింగ్ స్కీంలతో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

### వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా



2లో



# గ్రామ సభలు షురూ

- సంక్షేమ పథకాల అమలుకు గ్రామాల్లో సమావేశాలు
- కొత్త రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇళ్లకు తాజా దరఖాస్తులు
- జనవరి 26 నుంచి పథకాల అమలుకు కసరత్తు
- గ్రామ సభలో పాల్గొన్న కలెక్టర్లు, ప్రజాప్రతినిధులు
- కొన్నిచోట్ల రసాభాసగా మారిన గ్రామసభలు
- గ్రామ సభల కోసం సొంతూళ్లకు దరఖాస్తుదారులు

సూర్య బ్యూరో ఉమ్మడి వరంగల్ , జనవరి 21: ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డులు, రైతు భరోసా , ఇందిరమ్మ ఆత్మీయ భరోసా కోసం ఎదురు చూస్తున్న లబ్దిదారుల ఎంపిక ప్రక్రియ మంగళవారం షురూ అయింది. ఇప్పటికే ఇంటింటికి తిరిగి సర్వే నిర్వహిస్తున్న అధికారులు మంగళవారం నుంచి ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా గ్రామ సభల ద్వారా అర్హులైన లబ్దిదారుల జాబితాను అధికార యంత్రాంగం తయారు చేయడం ప్రారంభించింది. గతంలో ప్రజాపాలన , కుల గణన సర్వేలో వివరాలు నమోదు చేయించుకోని వారు సైతం కొత్తగా గ్రామ సభలో రేషన్ కార్డులు, ఇండ్ల కోసం దరఖాస్తు చేసుకునేందుకు ప్రభుత్వం తాజాగా మార్గదర్శకాలు విడుదల చేయడంతో దరఖాస్తులు చేసుకుంటున్నారు. అదేవిధంగా ప్రభుత్వ ఆదేశాల మేరకు అధికారులు గ్రామ సభలు నిర్వహిస్తున్నారు. గ్రామ సభల కోసం

మిగతా 2లో..



## పోలీస్ జాగిలానికి చిక్కిన
# గంజాయి బ్యాగ్



2లో

## గెలుపు ఓటములు ముఖ్యం కాదు...
# క్రీడా స్ఫూర్తి తో ఆడాలి

### క్రీడా ప్రతిభను వెలికితీయడానికి 'పోలీస్ స్పోర్ట్స్ మీట్'

### జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాధ్ కేకన్

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (సూర్య ): గెలుపు ఓటములు ముఖ్యం కాదు... క్రీడా స్ఫూర్తి తో ఆడాలని,పోలీస్ సిబ్బందిలో క్రీడా ప్రతిభను వెలికితీ యడానికి 'పోలీస్ స్పోర్ట్స్ మీట్' ఎంతో దోహదపడుతుందని మహబూబాబాద్ ఎస్పీ సుధీర్ రాంనాధ్ కేకన్ అన్నారు. మహబూబాబాద్ లో జిల్లా కేంద్రంలో నూతన మైదానం ఏర్పాటు చేశారు. మంగళవారం పోలీస్ స్పోర్ట్స్ మీట్ను

మిగతా 2లో..



# గ్రామ సభలు షురూ

మొదటి పేజీ తరువాయి..

ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా కలెక్టర్లు, మండలాల స్పెషలాఫీసర్లు , క్లస్టర్ ఆఫీసర్లు , సిబ్బంది సభల్లో పాల్గొన్నారు. ఇప్పటికే ఆయా పథకాల అర్హులైన వారిని గుర్తించేందుకు యంత్రాంగం సర్వే నిర్వహించి ముసాయిదా సిద్ధం చేసింది. అయా జాబితాను గ్రామాల్లో, బల్దియా , మున్సిపాలిటీలో వార్డుల వారీగా ఈ నెల 24 వరకు నిర్వహించే గ్రామ సభల్లో జాబితా ప్రదర్శించి , లబ్దిదారుల పేర్లు చదివి వినిపించనున్నారు. గ్రామ సభల అమోదం పొందిన జాబితా ను జిల్లా ఇన్ చార్జ్ మంత్రి ఆమోదం తో లబ్దిదారులకు గణతంత్ర దినోత్సవం సందర్భంగా మంజూరు పత్రాలను అందచేయనున్నారు. ఇప్పటికే పలు పథకాల కోసం వచ్చిన దరఖాస్తులను యాప్ ద్వారా వడబోసి ముసాయిదా జాబితాను కొలిక్కి తీసుక వచ్చారు. ఈ మేరకు ఎంపిడిఓ లాగిన్ ద్వారా ముసాయిదా జాబితాను డౌన్ లోడ్ చేసుకొని అభ్యంతరాల అనంతరం అదే లాగిన్ ద్వారా తుది జాబితాను అప్ లోడ్ చేస్తున్నట్లు అధికారులు తెలిపారు. కీలక పథకాలకు ఇతర జిల్లాలు, రాష్ట్రాల నుంచి సొంతూళ్లకు లబ్దిదారులు చేరుకున్నారు.

## పోలీస్ జాగిలానికి చిక్కిన గంజాయి బ్యాగ్



కాజీపేట, జనవరి 21, మేజర్ న్యూస్ సూర్య: కాజీపేట రైల్వే స్టేషన్ లో రహస్య ప్రదేశం లో రవాణాకు సిద్ధంగా ఉన్న నాలుగు కిలోల గంజాయి బ్యాగ్ ను మంగళవారం పోలీస్ జాగిలానికి చిక్కింది. వివరాల్లోకి వెళితే కాజీపేట రైల్వే స్టేషన్ నుండి పెద్ద మొత్తంలో గంజాయిని తరలిస్తున్నట్లుగా వరంగల్ పోలీస్ కమిషనరేట్ యాంటీ డ్రగ్స్ కంట్రోల్ టీం కు మంగళవారం ఉదయం అందిన సమాచారంతో యాంటీ డ్రగ్స్ కంట్రోల్ టీం పోలీసులు పోలీస్ జాగిలాలతో కాజీపేట రైల్వే స్టేషన్లో ప్రయాణికులతో పాటు రైల్వే స్టేషన్ పరిసరాల్లో పోలీసులు విస్తృతంగా తనిఖీలు చేయగా ఫ్లాట్ ఫారం 1 చివర వరంగల్ వైపులో ప్రయాణికులు కూర్చుండే బల్ల వద్ద రహస్యంగా భద్రపర్చిన బ్యాగ్ ను గుర్తించి పోలీస్ జాగిలం అరవడంతో అప్రమత్తమైన పోలీసులు బ్యాగ్ ను తెరిచి చూడగా అందులో నాలుగు కిలోల గంజాయిని గుర్తించి స్థానిక పోలీసులకు సమాచారం అందించారు. తనిఖీల్లో ఇన్స్పెక్టర్ సురేష్, ఆర్. ఐ శివకేశవులు,ఆర్. ఎస్. ఐ లు పూర్ణ, మనోజ్, నాగరాజుతో పాటు ఇతర పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# దరఖాస్తుల స్వీకరణ నిరంతర ప్రక్రియ




### బల్దియా కమిషనర్ డాక్టర్ అశ్విని తానాజీ వాకడే

### 22 వ డివిజన్ లో వార్డు సభ లో పాల్గొన్న కమిషనర్

వరంగల్ ,జనవరి 21, మేజర్ న్యూస్ సూర్య: దరఖాస్తుల స్వీకరణ నిరంతర ప్రక్రియ అని బల్దియా కమిషనర్ డాక్టర్ అశ్విని తానాజీ వాకడే అన్నారు. మంగళవారం నగర పరిధిలోని 22 వ డివిజన్ ఇన్నర్ వీల్ కమ్యూనిటీ హాల్ లో నిర్వహించిన వార్డు సభలో కమిషనర్ పాల్గొని సమర్థవంతంగా నిర్వహించుటకు తగు సూచన లు చేశారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ అర్హులైన నిరుపేదలకు ప్రభుత్వ పథకాలు అందించడమే లక్ష్యంగా వార్డు సభలను నిర్వహించడం జరుగుతుందని, ఇది నిరంతర ప్రక్రియ అని, అర్హులైన లబ్ధిదారులు నిరుత్సాహ పడవలసిన అవసరం లేదని అన్నారు. దరఖాస్తు దారుల అనుమానాల నివృత్తికి ప్రత్యేకంగా వార్డు సభలు జరిగే ప్రాంతాల్లో, సర్కిల్ కార్యాలయం లో హెల్ప్ డెస్క్ లు ఏర్పాటు చేయడం జరిగిందని, ఇందిరమ్మ ఇళ్ల దరఖాస్తులో భాగంగా స్థలం ఉండి దరఖాస్తు చేసుకున్న వారు, స్థలం లేకుండా ఇల్లు కావాలని దరఖాస్తు చేసుకున్న నిరుపేదల జాబితాలను వేరు వేరు గా తయారు చేయడం జరిగిందని తెలిపారు. క్షేత్ర స్థాయి లో దరఖాస్తులను పరిశీలించి అర్హులైన వారిని ఆయా పథకాలకు ఎంపిక చేస్తామని అన్నారు. ప్రస్తుతం



ప్రదర్శిస్తున్న జాబితాలో పేరు లేనివారు నిరుత్సాహ పడవలసిన పనిలేదని తెలిపారు. ఇందిరమ్మ కమిటి సభ్యులు నిష్పక్షపాతంగా వ్యవహరించి ప్రజల నుండి ఏమైనా అభ్యంతరాలు వ్యక్తం ఐతే పరిశీలించి నిజమైన లబ్దిదారులకు సంక్షేమ పథకాలు అందేలా సహకరించాలని కమిషనర్ అన్నారు.కార్యక్రమంలో స్థానిక డివిజన్ కార్పొరేటర్ బస్వరాజు కుమారస్వామి, డిప్యూటీ కమిషనర్ కృష్ణారెడ్డి, రెవెన్యూ అధికారి షహజాదీ బేగం, రెవెన్యూ ఇన్స్పెక్టర్లు విజయ్ సోహైల్ ,వార్డ్ ఆఫీసర్ స్రవంతి ,ఇందిరమ్మ కమిటి సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# గెలుపు ఓటములు ముఖ్యం కాదు... క్రీడా స్ఫూర్తి తో ఆడాలి




మొదటి పేజీ తరువాయి..

నిర్వహించారు. తొలుత క్రీడాకారుల నుంచి గౌరవవందనాన్ని ఆయన స్వీకరించారు. క్రీడలు ప్రారంభం సందర్భంగా క్రీడా జ్యోతిని వెలిగించారు. అనంతరం స్పోర్ట్స్ మీట్ గుర్తు గా బెలూన్లను, కపోతాలను గాలిలోకి వదిలారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ 24 గంటలు విధి నిర్వహణలో ఉండే పోలీస్ సిబ్బందికి ఈ క్రీడలు మానసిక ఉల్లాసంతో పాటు వారిలో ఉన్న క్రీడాప్రతిభకు గుర్తింపు వస్తుందన్నారు. జిల్లా స్థాయి స్పోర్ట్స్ మీట్లో ప్రతిభ చూపిన వారికి రాష్ట్ర పోలీస్ మీట్కు పంపిస్తామన్నారు. పురుషులకు, మహిళలకు ఉభయులకు 100,200,100,1600రన్నింగ్, ఎస్సై ఆపై స్థాయి అధికారులకు 3000,5000,మీటర్ల రన్నింగ్ తో పాటు లాంగ్ జంప్, షాటపుట్, కారెమ్స్ సింగిల్, డబుల్, చెస్, వాలీబాల్ కబడ్డీ, క్రికెట్, టెన్నికాయిట్, బాడ్మింటన్ డబుల్, సింగిల్స్ కు, టాగ్ ఆఫ్ వార్, లెమన్ స్పూన్, మ్యూజికల్ చైర్, గన్నీ జంప్ మొదలగు క్రీడలు నిర్వహిస్తామన్నారు. గురు వారం సాయంత్రంతో ఈ క్రీడలు ముగుస్తాయన్నారు.ఆయా ఆటల్లో గెలుపొం దిన క్రీడాకారులను ఎస్పీ అభినందించారు.ఈ కార్యక్రమంలో మహబూబా బాద్ డీఎస్పీ తిరుపతి రావు, తొర్రూర్ డి ఎస్పీ,ఏ. ఆర్ డీఎస్పీలు శ్రీనివాస్, విజయప్రతాప్, డీఎస్పీ మోహన్,ఆర్.ఐలు అనిల్,భాస్కర్,సీఐలుచంద్రమౌళి, హతిరం,అధికారులు, మరిపెడ సి ఐ, రాజ్ కుమార్ గౌడ్,గూడూరు సీఐ బాబురావు, రూరల్ సీఐ సరవయ్య, బయ్యారం సీఐ రవి, డోర్నకల్ సీఐ




రాజేష్, ఎస్.బి సీఐ చంద్రమౌళి,అన్ని మండలాల ఎస్.ఐలు,పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.











## గ్రంథాలయానికి నూతన భవనాన్ని నిర్మించండి

మహదేవపూర్ జనవరి 21 మేజర్ న్యూస్ సూర్య: మహాదేవపూర్ మండల కేంద్రంలో గల గ్రంధాలయానికి నూతన భవనాన్ని నిర్మించాలని తెలంగాణ రాష్ట్ర విశ్రాంత ఉద్యోగుల సంఘం మహదేవపూర్ యూనిట్ అధ్యక్ష కార్యదర్శులు అడప రాజయ్య, ఠాకూర్ విక్రమ్ సింగ్ పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణను కోరారు. ఈ మేరకు మంగళవారం పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని ఐటిఐ కళాశాలలో ఎంపీ గడ్డం వంశీకృష్ణను కలిశారు. ఎంపీని ఘనంగా శాలువాతో సన్మానించారు. అనంతరం మహాదేవపూర్ గ్రంధాలయ భవన నిర్మాణంతో పాటు విశ్రాంత ఉద్యోగుల భవన నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని కోరారు.

## మల్టీ లెవెల్ మార్కెటింగ్ స్కీంలతో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

### వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా



హనుమకొండ సూర్యప్రతినిధి, జనవరి 21, మేజర్ న్యూస్ సూర్య: మోసపూరిత వాగ్దాలు, ప్రకటనలతో మోసాలకు పాల్పడతున్న మల్టీ లెవెల్ మార్కెటింగ్ స్కీంల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా ప్రజలకు సూచించారు. ప్రజల సో మ్ము దోచుకోనేందుకు సైబర్ నేరగాళ్లు రోజు, రోజుకి కొత్త పోకడలతో ప్ర జల బలహీనతలను పెట్టుబడిగా చేసుకోనేందుకు సైబర్ కొత్త పంథాలను ప్రయోగిస్తున్నారని పేర్కొన్నారు. ఇందులో భాగంగానే మల్టీ లెవెల్ మార్కెటింగ్ స్కీంలతో పాటు పిరమిడ్ లాంటి స్కీంల ద్వారా ప్రజల నుండి డబ్బును దోచేస్తున్నారని తెలిపారు. ఈ స్కీంల ప్రధాన లక్ష్యం విలాసవంతమైన వస్తువులు అందజేస్తామని, సొంత ఇంటి కలను నేరవేరుస్తామని, విదేశీ యాత్రలకు పంపిస్తామని మోసపూరితమైన వాగ్దానాలతో స్కీములను నిర్వహిస్తున్న సైబర్ నేరగాళ్లు మొదటగా కొంత రుసుముతో ప్రాధమిక సభ్యత్వాన్ని కల్పించడం జరుగుతుందని సభ్యత్వం పొందిన వారితో మరికొంత మంది వ్యక్తులను సభ్యత్వం కల్పించి ఎక్కువ మొత్తం పెట్టిన పెట్టుబడికి రెట్టింపు వస్తుందని, ఎక్కువ మొత్తంలో సభ్యులను సభ్యులుగా చేర్పిస్తే పెద్ద మొత్తంగా డబ్బు వస్తుందని ప్రజలను మభ్యపెడుతూ కోట్లల్లో డబ్బు కొల్లగొట్టడం ఈ మల్టీ లెవెల్ స్కీంల ప్రధాన లక్ష్యమని అన్నారు. ప్రజలు ముందుగా ఇది గుర్తించాలని పేర్కొన్నారు. ముఖ్యంగా సైబర్ నేరగాళ్లు ప్రజల ఆత్యాశను తమ అయుధాలు మార్చు కొని సామాజిక మాధ్యమాలు, మెయిల్స్ ద్వారా, ఇతర ప్రచార సాధనాల ద్వారా ప్రజల బలహీనతలను లక్ష్యంగా చేసుకొని ప్రజల దృష్టిని ఆకర్షించే రీతిలో ప్రకటనల పట్ల ప్రజలు మోసపోవద్దని, ఇలాంటి స్కీం పట్ల నిరంతరం అప్రమత్తంగా వ్యవహరించాల్సి ఉంటుందని తెలిపారు. ఏవరైన ఇలాంటి స్కీంల ద్వారా మోసపోయినట్లుగా భావిస్తే తక్షణమే 1930 టోల్ ఫ్రీ నంబర్కుగాని లేదా జ్టిఇట్ట//ఠీఠీఠీ.ఛిడ్ఛుటఛిటజీర్ఝు.జౌ్ర.జీ అనే వెబ్సైట్లో కానీ సమీప పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చెయ్యాలని సూచించారు. సైబర్ నేరాల భారీన పడిన బాధితులు కమిషనరేట్ పరిధిలో సైబర్ సెక్యూరీటీ అధ్వర్యంలో పనిచేస్తున్న సైబర్ క్రైమ్ పోలీస్ స్టేషన్లోనైన బాధితులు ఫిర్యాదు చేయవచ్చని పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా తెలిపారు.

## ప్రజా పాలన ప్రభుత్వంలో

# అర్హులకు దక్కని చోటు




**ఇందిరమ్మ ఇండ్ల అర్హుల జాబితాలో మరణించిన వ్యక్తుల పేర్లు**

**కోమటిపల్లి గ్రామపంచాయతీ సిబ్బందిపై కాంగ్రెస్ నాయకులు గరం**

**చిన్న ముప్పారం ఫీల్డ్ అసిస్టెంట్ పై ఆగ్రహం వ్యక్తం చేసిన గ్రామస్తులు**

**ఇందిరమ్మ ఆత్మీయ భరోసా జాబితాలో అర్హులకు దక్కని చోటు**

**గ్రామ సభల్లో అనర్హులకు అభ్యంతరాలు తెలిపిన గ్రామస్తులు**

ఇనుగుర్తి, జనవరి 21, మేజర్ న్యూస్ (సూర్య): తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆరు గ్యారంటీల హామీలను అమలు చేయడానికి ప్రజా పాలన పేరిట రాష్ట్రవ్యాప్తంగా నిర్వహించే గ్రామ సభల్లో భాగంగా ఇనుగుర్తి మండలంలోని వివిధ గ్రామాల్లో నిర్వహించిన గ్రామసభల్లో అర్హులకు చోటు దక్కలేదని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేశారు.మంగళవారం కోమటిపల్లి,చిన్న ముప్పారం, అయ్యగారి పల్లి మరియు లక్ష్మీపురం గ్రామాల్లో నిర్వహించిన ప్రజా పాలన గ్రామసభల్లో పాల్గొన్న గ్రామస్తులు అర్హత కలిగిన పథకాలకు దరఖాస్తులు చేసుకున్నారు.అదేవిధంగా అనర్హులైన వారికి అభ్యంతరాలు వ్యక్తం చేశారు.ఇది ఇలా ఉండగా కోమటిపల్లి గ్రామపంచాయతీ సిబ్బంది తప్పిదాల వల్ల మరణించిన కొంతమంది పేర్లను ఇందిరమ్మ ఇండ్ల జాబితా నుండి తొలగించకుండా అలాగే ఉంచడంతో ఆ గ్రామంలోని కాంగ్రెస్ నాయకులు గ్రామపంచాయతీ సిబ్బంది పై మండిపడ్డారు.ఇలాంటి కొంతమంది అధికారుల వల్లే కాంగ్రెస్ ప్రభుత్వానికి చెడ్డ పేరు వస్తుందని కాంగ్రెస్ నాయకులు ఆగ్రహం వ్యక్తం చేశారు.అదేవిధంగా చిన్న ముప్పారంలో ఇందిరమ్మ ఆత్మీయ భరోసా జాబితాలో అర్హుల పేర్లు లేకపోవడంతో గ్రామస్తులు ఫీల్ అసిస్టెంట్



పై మండిపడ్డారు.2023-2024 ఆర్థిక సంవత్సరానికి కనీసం 20 రోజులకు కూడా ఉపాధి హామీ కల్పించకపోవడంతో ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకానికి అర్హులు కాలేకపోయామని గ్రామస్తులు ఆరోపించారు.ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకానికి కనీసం 20 రోజులు ఉపాధి హామీ పని చేసి ఉండాలనే నిబంధనను తొలగించాలని,అర్హులందరికీ అన్ని పథకాలు అమలు అయ్యే విధంగా అధికారులు చూడాలని వివిధ గ్రామస్తులు గ్రామ సభలో వెల్లడించారు.ఈ కార్యక్రమంలో ఇనుగుర్తి మండల ప్రత్యేక అధికారి కృష్ణవేణి,డిప్యూటీ తాహశీల్దార్ ఆకుల రవి,ఇంచార్జ్ మండల విద్యాశాఖ అధికారి జంగ రూపారాణి,మండల వ్యవసాయ అధికారి భూక్య మహేందర్,కోమటిపల్లి హై స్కూల్ ప్రధానోపాధ్యాయురాలు జ్యోతి,రెవెన్యూ ఇన్స్పెక్టర్ నరసింహారావు,వివిధ గ్రామాల పంచాయతీ కార్యదర్శులు, వ్యవసాయ విస్తరణ అధికారులు మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.

# వాహనం అదుపుతప్పి భక్తులకు గాయాలు

### మానవతా దృక్పథం చాటిచెప్పిన జిల్లా పౌరసరఫరాల శాఖ జిల్లా మేనేజర్ శ్రీ రాంపతి

గోవిందరావుపేట, జనవరి 21 (మేజర్ న్యూస్ సూర్య) : మేడారం సమ్మక్క సారలమ్మ దేవతల దర్శనం కోసం వెళుతున్న క్రమంలో కోతులను తప్పించబోయి వాహనం అదుపుతప్పి పలువురు భక్తులకు గాయాలయ్యాయి. అదిలాబాద్ జిల్లాకు చెందిన ఇరిగేషన్ శాఖలో పనిచేస్తున్న డి శ్రీనివాస్ కుటుంబ సభ్యులతో కలిసి భద్రాచలం రాములవారి దర్శనం చేసుకుని తిరిగి మేడారం సమ్మక్క సారలమ్మ తల్లి దర్శనం కోసం వెళ్తున్న క్రమంలో ఈ





ప్రమాదం జరిగింది. ఎదురుగా ఉన్న కోతులను తప్పించబడి వాహనం అదుపుతప్పి చెట్టును ఢీకొనడంతో వాహనంలో ప్రయాణిస్తున్న పలువురికి స్వల్ప గాయాలయ్యాయి. ఇదే క్రమంలో అటువైపు వెళుతున్న పౌరసరఫరాల శాఖ జిల్లా మేనేజర్ శ్రీరామ్ పతి ప్రమాదాన్ని చూసి బాధితులను తన వాహనంలో సమీపంలోని పసర గ్రామం వరకు తీసుకొని వచ్చి అక్కడ 108 వాహనంలో గాయపడిన వారికి చికిత్స అందించారు. అత్యవసర సమయంలో సైతం ప్రమాదంలో బాధ్యులను ఆదుకొని మానవతా దృక్పథాన్ని చాటిచెప్పిన పౌరసరఫరాల శాఖ మేనేజర్ రాంపతిని పలువురు అభినందించగా బాధ్యత కుటుంబ సభ్యులు ధన్యవాదాలు తెలిపారు.

# అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాల ద్వారా లబ్ధి

### పథకాల అమలు నిరంతర ప్రక్రియ

### ప్రజలు ఎలాంటి అపోహలకు,ఆందోళనకు గురి కావొద్దు

### జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ



రేగొండ, జనవరి 21,మేజర్ న్యూస్ (సూర్య): అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాల ద్వారా లబ్ధి చేకూరుతుందని, పథకాల అమలు నిరంతర ప్రక్రియని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అన్నారు.మంగళవారం మండలంలోని రామన్నగూడెం తండా ప్రాథమిక పాఠశాలలో నిర్వహించిన ప్రజాపాలన గ్రామసభలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. ఈ నెల 26 నుండి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేయనున్న రైతు భరోసా, ఇందిరమ్మ ఇళ్లు, ఆహార భద్రత (రేషన్) కార్డులు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాలకు లబ్ధిదారుల ఎంపికకు 16వ తేది నుండి 20వ తేదీ వరకు క్షేత్రస్థాయిలో విచారణ నిర్వహించినట్లు తెలిపారు. క్షేత్రస్థాయి విచారణ తదుపరి లబ్ధిదారుల ఎంపికకు 21వ తేదీ నుండి 24వ తేది వరకు గ్రామ పంచాయతిల్లో గ్రామసభలు నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. గ్రామసభ లలో పథకాలకు గుర్తించిన లబ్ధిదారుల జాభితా గ్రామస్థులు సమక్షంలో చదివిన తదుపరి ప్రజల నుండి అభ్యంతరాలను తీసుకోనున్నట్లు తెలిపారు.ముఖ్యంగా సాగుకు యోగ్యమైన భూములను పక్కాగా నిర్ధారించామని, ఇంకా ఎవరైనా అర్హులు ఉంటే దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. పంట సాగవుతున్న ప్రతి ఎకరాకు ప్రభుత్వం రైతు భరోసా పథకం కింద రెండు విడతలుగా ఎకరానికి 12 వేల రూపాయల చొప్పున పెట్టుబడి సాయం



అందిస్తుందన్నారు. సాగు భూమి లేని వ్యవసాయ కూలి కుటుంబాలకు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా కింద నెలకు వేయి రూపాయలు మంజూరు చేయుటకు తయారు చేసిన జాభితా గ్రామసభల్లో పెట్టడం జరిగిందని,అర్హులైన వారి పేర్లు లేకపోతే దరఖాస్తు ఇవ్వాలని కోరారు.ఈ పథకానికి ఎలాంటి సాగు భూమి లేకుండా, 2023-24 ఆర్థిక సంవత్సరంలో కనీసం 20 రోజులు ఉపాధి హామీ పథకం పనులు చేసిన కుటుంబాలను అర్హులుగా తీసుకోనున్నట్లు తెలిపారు. కొత్త రేషన్ కార్డుల కోసం వచ్చిన దరఖాస్తులను సమగ్ర పరిశీలన జరిపి, ప్రభుత్వ మార్గదర్శకాలకు అనుగుణంగా అర్హులను నిర్ధారించామని, పేరు రాని అర్హులు ఉంటే దరఖాస్తు ఇవ్వాలని, అందుబాటులో లేనివారు ఎంపిడిఓ కార్యాలయాల్లోని ప్రజాపాలన సహాయక కేంద్రాల్లో కూడా దరఖాస్తు చేసుకోవచ్చునని స్పష్టం చేశారు. నాలుగు పథకాలకు అర్హులుగా గుర్తించబడిన వారి వివరాలను గ్రామ సభలో ప్రజల సమక్షంలో చదవడం జరిగిందని ఎలాంటి అభ్యంతరాలు రాకపోవడంతో గ్రామసభ జాబితాకు ఆమోదం తెలిపినట్లు ఆయన తెలిపారు.ఇట్టి పథకాలకు పేర్లు రానివారు, ఇప్పటివరకు దరఖాస్తులు చేసుకోని అర్హులైన వారుంటే వారి నుండి దరఖాస్తు తీసుకోవాలని అట్టి వివరాలు రిజిస్టర్లో నమోదు చేయాలని ఆదేశించారు.రేషన్ కార్డుల జారీ, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా తదితర పథకాలు నిరంతర ప్రక్రియ అని, అర్హత కలిగిన వారు ఎప్పుడైనా దరఖాస్తు చేసుకోవచ్చని,వచ్చిన దరఖాస్తులు సమగ్రంగా పరిశీలించి విచారణ నిర్వహిస్తామని,తదుపరి అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాల ద్వారా లబ్ధి చేకూర్చడం జరుగుతుందని తెలిపారు.ఈ విషయంలో ప్రజలు ఎలాంటి అపోహలు, ఆందోళనకు గురి కావొద్దని ఆయన పేర్కొన్నారు.ఈ గ్రామసభ కార్యక్రమంలో తహసీల్దార్ శ్వేత రావు,ఎంపిడిఓ వెంకటేశ్వర రావు, వ్యవసాయ అధికారి వాసుదేవరెడ్డి, ఏఈఓ గోవర్ధన్, తదితరులు పాల్గొన్నారు.



# అర్హులైన లబ్ధిదారులకు సంక్షేమ పథకాలు అందించాలి

### జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద

నల్లబెల్లి, జనవరి 21, మేజర్ న్యూస్ సూర్య: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న రైతు భరోసా, ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పై మంగళవారం నల్లబెల్లి మండలం రెలకుంట,అర్షనపల్లి లో నిర్వహించిన గ్రామ సభలో జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద,అదనపు కలెక్టర్ జి సంధ్యారాణి, ఇందిరమ్మ ఇండ్ల నోడల్ అధికారి జడ్పి సీఈవో రాంరెడ్డిలు పాల్గొని ప్రజల సమక్షంలోగ్రామ సభ నిర్వహించడమైనది.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఇది నిరంతర ప్రక్రియ, జాబితాలో పేరు నమోదు కానివారు మళ్ళీ దరఖాస్తు చేసుకోవాలని పేర్కొన్నారు. ప్రస్తుతం ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పథకాలే కాకుండా గ్రామ సమస్యలపై దరఖాస్తు చేసినట్లయితే అట్టి దరఖాస్తులు కూడా స్వీకరించి రిజిస్టర్లలో నమోదు చేయాలని అన్నారు. ఏదైనా సమస్యలను ప్రభుత్వం





దృష్టికి తీసుక వెళ్ళి పరిష్క రించుట కృషి చేస్తానని పేర్కొన్నారు. నల్లబెల్లి మండలం రేలకుంట గ్రామపంచాయతీ పరిధిలో గ్రామసభ నిర్వహించగా అక్కడ ప్రభుత్వ పాఠశాల ప్రాంగణానికి సమీపంలో కిరాణా షాపు వలన ఇబ్బందికరంగా పరిస్థితులను ఎదుర్కొంటున్నామని విజ్ఞప్తి చేయగా అందుకు సంబంధిత అధికారులు సంప్రదించి సమస్య పరిష్కరించవలసిందిగా ఆదేశించడమైనది. కార్యక్రమంలో నల్లబెల్లి మండల తహశీల్దార్ కృష్ణా,మండల ప్రత్యేక అధికారి సీపీఓ గోవిందరాజన్,నర్సంపేట ఇంచార్జీ మున్సిపల్ కమిషనర్ జోనా,సర్పంచ్ శ్రీదేవి మరియు ఇందిరమ్మ కమిటీ సభ్యులు, సంబంధిత అధికారులు, పంచాయితీ సెక్రటరీ లు,వ్యవసాయ శాఖ అధికారులు పాల్గొన్నారు.



# ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి

### - నిజమైన అర్హులకు సంక్షేమ ఫలాలను అందజేస్తాం

### - జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్

ములుగు సూర్యప్రతినిధి, జనవరి 21 (మేజర్ న్యూస్ సూర్య): రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెడుతున్న సంక్షేమ ఫలాలను అర్హులైన ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ దివాకర్ టి.ఎస్ అన్నారు. మంగళవారం ములుగు మండలంలోని జీవింతరావుపల్లి గ్రామపంచాయతీ పరిధిలోని అంగన్వాడి కేంద్రంలో నిర్వహించిన ప్రజాపాలన గ్రామసభకు జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ బానోతు రవిచందర్ తో పాటు జిల్లా కలెక్టర్ దివాకర్ టి.ఎస్. పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఈ నెల 26 నుండి ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా అమలు చేయనున్న రైతు భరోసా, ఇందిరమ్మ ఇళ్లు, ఆహార భద్రత (రేషన్) కార్డులు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాల గురించి గ్రామస్తులకు వివరించారు. అనంతరం జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. మాట్లాడుతూ ఇప్పటికే పలు పథకాలు అమలు చేస్తున్న ప్రభుత్వం మరో నాలుగు పథకాలను ఈ నెల 26 నుండి అర్హులకు అందించడానికి జిల్లా వ్యాప్తంగా ఈ నెల 21 నుండి 24 వరకు గ్రామ సభలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ పథకాల కింద అర్హులను గుర్తించేందుకు వీలుగా క్షేత్రస్థాయి పరిశీలన నిర్వహించడం జరిగిందని కలెక్టర్ గుర్తు చేశారు. గ్రామ సభలు నిర్వహిస్తున్న సంబంధిత అధికారులు నిజమైన అర్హులను గుర్తించడానికి ముందస్తు ప్రణాళిక సిద్ధం చేసుకోవాలని సూచించారు. గ్రామసభల అనంతరం ఎంపిక చేసిన అర్హులపై





ఎలాంటి అభ్యంతరాలు ఉన్నా అధికారులకు తెలియజేయాలని, పూర్తిస్థాయిలో పరిశీలించిన అనంతరమే సంబంధిత పథకాల అర్హులను ప్రకటించడం జరుగుతుందని స్పష్టం చేశారు. సాగు భూమి లేని వ్యవసాయ కూలీ కుటుంబాలకు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా కింద రెండు విడతల్లో 12 వేల రూపాయలు అందించడం జరుగుతుందన్నారు. ఎలాంటి సాగు భూమి లేకుండా, 2023-24 ఆర్థిక సంవత్సరంలో కనీసం 20 రోజులు పని చేసిన కుటుంబాలను అర్హులుగా గుర్తించామన్నారు. కొత్త రేషన్ కార్డుల కోసం వచ్చిన దరఖాస్తులను సమగ్ర పరిశీలన జరిపి, ప్రభుత్వ మార్గదర్శకాలకు అనుగుణంగా అర్హులను నిర్ధారించామని తెలిపారు. ఆయా పథకాల కింద ఇప్పటివరకు దరఖాస్తులు చేసుకోని వారితో పాటు, అర్హత కలిగి లబ్ధిదారుల జాబితాలో పేర్లు లేని వారి నుండి కూడా అర్జీలు స్వీకరించారు. రేషన్ కార్డుల జారీ, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా తదితర పథకాల కోసం అర్హత కలిగిన వారు ఎప్పుడైనా దరఖాస్తు చేసుకోవచ్చని ఈ సందర్భంగా కలెక్టర్ సూచించారు. వాటిని సమగ్రంగా పరిశీలించి, అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాల ద్వారా లబ్ధి చేకూర్చడం జరుగుతుందని తెలిపారు. ఈ విషయంలో ప్రజలు అపోహలకుపోయి ఆందోళనకు గురి కావాల్సిన అవసరం లేదని అన్నారు. గ్రామ సభలలో దరఖాస్తులు అందజేయవచ్చని సూచించారు. వచ్చిన ప్రతి దరఖాస్తును తప్పనిసరిగా పరిశీలించి, అర్హులందరికీ సంక్షేమ పథకాలను వర్తింపజేస్తామని కలెక్టర్ భరోసా కల్పించారు. సంబంధిత అధికారులు నిర్వహిస్తున్న గ్రామ సభలకు ఆయా గ్రామాల ప్రజలు సహకరించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో మండల స్పెషల్ అధికారి కొమురయ్య, ఎంపీఓ రహీం, పంచాయితీ కార్యదర్శి తదితరులు పాల్గొన్నారు.



## ఎలాంటి అపోహలకు తావు లేకుండా లబ్ధిదారుల ఎంపిక

### -అర్హులై ఉండి పేరు రాకపోతే మళ్లీ దరఖాస్తు

### -జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్

### -గ్రామ సభలలో పాల్గొన్న జిల్లా కలెక్టర్



మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, జనవరి 21,మేజర్ న్యూస్ (సూర్య ): అపోహలకు తావు లేకుండా లబ్ధిదారుల ఎంపిక జరుగుతుందని,అర్హులై ఉండి పేరు రాకపోతే మళ్లీ దరఖాస్తు చేసుకుంటే పరిశీలిస్తామని జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ తెలిపారు.ప్రభుత్వ పథకాల అమలులో భాగంగా మంగళవారం జిల్లాలో ప్రజాపాలన గ్రామసభలు ప్రారంభమైయ్యాయి. మహబూబాబాద్ మండలం సంగ్రాల్లగూడెం, బలరాం తండ గ్రామ పంచాయతీలలో జరిగే ప్రజాపాలన గ్రామసభల లో జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం అత్యంత ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇల్లు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రేషన్ కార్డులు, రైతు భరోసా లబ్ధిదారుల జాబితాను గ్రామసభల్లో విడుదల చేస్తున్నామన్నారు. క్షేత్రస్థాయిలో ప్రత్యేక అధికారుల బృందాలు ప్రజల నుండి సేకరిస్తూ నమోదు చేస్తున్న రిజిస్టర్లను పరిశీలించారు.ఈ ప్రక్రియ నిరంతరంగా కొనసాగుతుందని తెలిపారు. అర్హులైన వారు మండల కేంద్రాల్లో గాని కలెక్టరేట్లో కానీ తమ పేర్లు నమోదు చేసుకోవచ్చని తెలిపారు. ఎలాంటి అపోహలకు తావు లేకుండా లబ్ధిదారుల ఎంపిక జరుగుతుందని, ప్రభుత్వ నిబంధనల ప్రకారం ప్రతి ఒక్కరికి పథకాలు అమలుకు చర్యలు తీసుకుంటామని కలెక్టర్ అన్నారు.ఈ కార్యక్రమంలో ప్రత్యేక అధికారి జెడ్.పి. సీఈఓ పురుషోత్తం, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# గణతంత్ర వేడుకలను ఘనంగా నిర్వహించాలి



### వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద

వరంగల్ ప్రతినిధి, జనవరి 21 , మేజర్ న్యూస్ సూర్య: గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు పకడ్బందీగా చేపట్టాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అధికారులను ఆదేశించారు. మంగళవారం జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో డిసిపి రవీందర్ తో కలిసి అన్ని శాఖల అధికారులతో గణతంత్ర దినోత్సవ వేడుకల ఏర్పాట్లపై కలెక్టర్ సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా గణతంత్ర దినోత్సవం సందర్భంగా చేపట్టాల్సిన కార్యక్రమాలపై ఆయా శాఖల వారీగా అధికారులకు కలెక్టర్ ఆదేశాలు జారీ చేశారు. గణతంత్ర దినోత్సవ వేడుకలను ఎలాంటి లోటుపాట్లకు తావులేకుండా వేడుకలు సజావుగా జరిగేలా ఆయా శాఖలు సమన్వయంతో పని చేయాలని సూచించారు. జిల్లా కేంద్రంలో వేడుకలు నిర్వహించనున్నందున అందుకనుగుణంగా వేదిక, సీటింగ్ ఏర్పాట్లను పక్కాగా చేసుకోవాలని అన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు ప్రతిబింబించేలా స్టాల్స్ ఏర్పాటు చేయాలని సూచించారు. ప్రోటోకాల్ ను అనుసరిస్తూ అతిథులకు ఆహ్వానాలు పంపాలని సూచించారు. జాతీయ భావన పెంపొందేలా విద్యార్థులచే సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేయాలని అన్నారు. అత్యవసర పరిస్థితుల్లో తక్షణ చికిత్స అందించేలా వైద్య బృందాన్ని,



అగ్నిమాపక యంత్రాన్ని వేడుక స్థలం వద్ద అందుబాటులో ఉంచాలన్నారు. వరంగల్ ఆర్డీఓ వేడుకల ఏర్పాట్లను పర్యవేక్షించాలని తెలిపారు. ఈ నెల 25 లోగా ప్రశంసా పత్రాలు సిద్ధం చేయాలన్నారు. అన్ని శాఖల అధికారులు తమకు అప్పగించిన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహిస్తూ వేడుకలు విజయవంతం అయ్యేలా చూడాలన్నారు. సమావేశంలో అదనపు కలెక్టర్లు సంధ్యారాణి, జెడ్పి సీఈఓ రామిరెడ్డి, డిఆర్డీఓ కౌసల్యాదేవి, ఆర్డీఓలు సత్యపాల్ రెడ్డి, ఉమారాణి, వివిధ శాఖల జిల్లా స్థాయి అధికారులు పాల్గొన్నారు.

## మద్యం సేవించిన నలుగురు వాహనదారులకు సమాజసేవ శిక్ష

వరంగల్ లీగల్: జనవరి 21:మేజర్ న్యూస్ (సూర్య) మద్యం సేవించి వాహనాన్ని నడిపిన ఎం. శ్రీనివాస్, దేవోజు పురుషోత్తం, మీదిదొడ్డి శ్రీనివాస్,మేకల శ్రీనివాస్ లకు రెండు రోజులు సమాజ సేవ చేయాలని శిక్ష విధిస్తూ ఇక్కడి రెండవ శ్రేణి న్యాయమూర్తి కే.రాజశేఖర్ రెడ్డి మంగళ వారం తీర్పు వెలువరించారు. వివరాలు ఇలాఉన్నాయి. కాజీపేట ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ పరిధిలోని వివిధ ప్రాంతాల్లో నగర పోలీసు కమిషనర్ ఆదేశాల మేరకు ట్రాఫిక్ సిఐ పి. నాగబాబు ఆధ్వర్యంలో సోమవారం పోలీసులు నిర్వహించిన వాహన తనిఖీల్లో పైన పేర్కొన్న వాహనదారులు మద్యం సేవించి వాహనం నడుపుతుండగా పోలీసులకు దొరికిపోయారు.శ్వాస పరీక్ష నిర్వహించిన అనంతరం సదరు వ్యక్తులు అధిక మోతాదు మద్యం సేవించి వాహనం నడుపుతున్నట్లుగా నిర్ధారణ అనంతరం కేసు నమోదు చేసిన పోలీసులు మంగళ వారం కోర్టులో హాజరు పరిచారు.విచారణ అనంతరం సదరు వ్యక్తులు అధిక మోతాదులో మద్యం సేవించి వాహనం నడపడం మోటారు వాహన చట్టం ప్రకారం నేరం గా పేర్కొంటూ రెండు రోజులు సమాజ సేవ చేయాలని న్యాయమూర్తి శిక్ష విధిస్తూ తీర్పు వెలువరించారు.కోర్టు ట్రాఫిక్ కానిస్టేబుల్ బి. కుమార్ సదరు వ్యక్తులను కోర్టులో హాజరు పరచగా, న్యాయమూర్తి విధించిన శిక్షను అమలుపరిచే క్రమంలో ఆ వ్యక్తులను కాజీపేట సర్కిల్ మున్సిపల్ కమీషనర్ ముందు హాజరు పరిచారు.

## కాలేశ్వర ముక్తేశ్వర దేవస్థానము అధికారులను సస్పెండ్ చేయాలి

### ఉత్తర తెలంగాణ మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షుడు పీక కిరణ్



మహాదేవపూర్ జనవరి 21 మేజర్ న్యూస్ సూర్య: భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండలం కాళేశ్వరం లోని కాలేశ్వర ముక్తేశ్వర దేవస్థానం గర్భగుడిలో ఒక ప్రైవేట్ సాంగ్స్ చిత్రీకరించడం హేయమైన చర్యాని ఉత్తర తెలంగాణ మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షుడు పీక కిరణ్ ప్రకటనలో పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాలేశ్వర దేవస్థానం ఆలయ అధికారులను తక్షణమే సస్పెండ్ చేయాలని , సాంగు చిత్రీకరించినటువంటి వాళ్లపై హిందూ చట్టం ప్రకారం చట్టరీత్య చర్యలు తీసుకొని సాంగును నిషేధించాలని డిమాండ్ చేశారు. గర్భగుడిలో తలుపులు మూసివేసి భక్తులకు లోనికి పోకుండా అసౌకర్యం కలిగించడంతోపాటు, భక్తులను బయటకు పంపించి మరీ చిత్రీకరించడం పట్ల ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు.గుడి ప్రాంగణంలో భక్తుల మొబైల్ ఫోన్స్ ఇతర వస్తువులను గుడి లోపలికి పోనీయకుండా బోర్డు ఉన్నప్పటికీ గుడి తలుపులు మూసి చిత్రీకరించడంలో ఆలయ అధికారులు వివరించిన తీరు పలు విమర్శలకు దారి తీస్తుందని తెలిపారు. ఆలయ అధికారులపై తక్షణమే చర్యలు తీసుకోవాలి, లేనియెడలో ప్రజాసంఘాలు, హిందూ సంఘాలు పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేస్తామని పీక కిరణ్ తెలిపారు.

## ఎలక్షన్ స్టంట్ లాగా గ్రామసభలు

### బిజెపి మండల అధ్యక్షులు చందురాజు



నెల్లికుదురు జనవరి 21 మేజర్ న్యూస్(సూర్య): ప్రభుత్వం అమలు చేసేకొత్త పథకాలకు అర్హులను ఎంపిక చేసేందుకు మంగళవారంమండల కేంద్రం లో నిర్వహించినగ్రామ సభలో ప్రభుత్వం చెప్పిన విధంగా ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల ఎంపిక జరగలేదని అప్లికేషన్ల లిస్ట్ మాత్రమే చదివారని బిజెపి మండల అధ్యక్షులు చందురాజుయాదవ్ విమర్శించారు.కేవలం ఎలక్షన్ స్టంట్ లాగా గ్రామ సభను నిర్వహించారని,అసలైనఅర్హులైన లబ్ధిదారులను ఎంపిక చేయలేదనిఅన్నారు.ఇలా ఎంపిక చేయనప్పుడు సభను నిర్వహించడం ఎందుకనిప్రశ్నించారు.ఇందిరమ్మఆత్మీయభరోసా లోవయను సడలింపు ఇవ్వాలని అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు వెలకూచి నాగయ్య శాస్త్రి, కొత్తసమ్మిరెడ్డి ,మండల అధ్యక్షులు భవాని ప్రసాద్ తదితరులు ఉన్నారు.

# మహిళల సంక్షేమానికి ప్రభుత్వం పెద్దపీట

### ఐదు నెలల్లో గణపురం మహిళా సమాఖ్య భవనం నిర్మిస్తాం

### రూ.50 లక్షల నిధులు కేటాయిస్తాం

### సోలార్ ప్లాంట్ల నిర్మాణాల్లో మహిళా సంఘాలకు ప్రాధాన్యత

### భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు

గణపురం,జనవరి 21 మేజర్ న్యూస్ సూర్య: మహిళల సంక్షేమానికి ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని ఐదు నెలల్లో గణపురం మహిళా సమాఖ్య భవనం నిర్మిస్తామని రూ.50 లక్షల నిధులు కేటాయించి అన్ని హంగులతో నిర్మిస్తామని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. మంగళవారం స్వర్ణ భారతి మహిళా సమాఖ్య ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశానికి ఎమ్మెల్యే ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మహిళలను





కోటీశ్వరులను చేయాలని ఉద్దేశంతో ఉన్నారని అందులో భాగంగా సోలార్ ప్లాంట్లను నిర్మించనున్నారని వాటి నిర్మాణంలో మహిళా సంఘాలకు అవకాశం కల్పిస్తామని ఎమ్మెల్యే గండ్ర అన్నారు. అదేవిధంగా ఎన్నో ఏళ్లుగా నిర్మాణానికి నోచుకోని మహిళా సమాఖ్య భవనాన్ని రూ.50 లక్షల నిధులు కేటాయించి ఐదు నెలల్లో పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు. అన్ని ప్రభుత్వ సంక్షేమ పథకాల్లో మహిళలకు ప్రాధాన్యం ఇస్తున్నామని అన్నారు.ఈ కార్యక్రమంలో అదనపు డిఆర్డిఓ గోవిందరావు, భూపాలపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్మ రేపాక రాజేందర్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ కట్కూరి శ్రీనివాస్,ఎండి చోటే మియా, దూడపాక శంకర్, మాజీ సర్పంచ్ నారగాని దేవేందర్ గౌడ్,ముత్యాల రాజయ్య, వడ్లకొండ నారాయణ,మోట పోతుల శివ శంకర్, మామిండ్ల మల్లికార్జున్ గౌడ్, స్వర్ణ భారతి మహిళా సమాఖ్య అధ్యక్షురాలు ఆడప విజయ,ఉపాధ్యక్షురాలు మామిడి సారలక్ష్మి, కార్యదర్శి బండ్ల కళావతి సహాయ కార్యదర్శిరేణుక, సీసీ లు ఇమామ్, ఇంకేషావలి బాబా, శకుంతల తదితరులు పాల్గొన్నారు.

# సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి

### కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు బొల్లు దేవేందర్ ముదిరాజ్

తాడ్వాయి జనవరి 21మేజర్ న్యూస్ సూర్య: అర్హులైన ప్రతి ఒక్కరు సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు బొల్లు దేవేందర్ ముదిరాజ్ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశానికి తాడ్వాయి మండల అధ్యక్షులు బొల్లు దేవేందర్ ముదిరాజ్ హాజరై మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వం అత్యంత ప్రతిష్టత్మకంగా చేపట్టిన సంక్షేమ పథకాలు రైతు భరోసా,ఇందిరమ్మ ఆత్మీయ భరోసా,కొత్త రేషన్ కార్డు,ఇందిరమ్మ ఇండ్ల పథకాలపై అర్హులైన లబ్ధిదారులకోసం నిర్వహించే గ్రామ సభల్లో గ్రామ అధ్యక్షులతో పాటుగా నాయకులు కార్యకర్తలలు అందుబాటులో ఉండి అవగాహనా కల్పించాలి అని అన్నారు. అదేవిధంగా గ్రామసభలకు వచ్చిన అధికారులకు ప్రజలందరూ సహకరించాలని ఏమైనా పొరపాట్లు జరిగితే అధికారుల దృష్టికి తీసుకువెళ్లాలని తెలిపారు. రేషన్ కార్డు ప్రక్రియ నిరంతరం జరుగుతుంది అని ఎవరు ఆందోళను చెందొద్దనీ అన్నారు.ఈ కార్యక్రమంలో సహకార సంఘం చైర్మన్ పులి సంపత్ గౌడ్,బ్లాక్ కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు ఎండి ముజఫర్,మేడారం ట్రస్ట్ బోర్డు చైర్మన్ అరేం లచ్చుపటేల్,మహిళా కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు రేగ



కళ్యాణి,తాడ్వాయి మాజీ సర్పంచ్ ఇర్ప సునీల్ దొర,సింగిల్ విండో డైరెక్టర్ రంగరబోయిన జగన్,గ్రామ కమిటీ అధ్యక్షులు పాక రాజేందర్,మండల నాయకులు ఆలేటి జైపాల్ రెడ్డి,బండారి చంద్రయ్య , తదితరులు పాల్గొన్నారు.

# హలో ఆదివాసీ..చలో హన్మకొండ మహా సభను విజయవంతం చేయాలి

### తుడుం దెబ్బ రాష్ట్ర కో - కన్వీనర్ ఆగబోయిన రవి

గీసుగొండ జనవరి 21 మేజర్ న్యూస్ (సూర్య): ఈ నెల 23వ తేదీన హన్మకొండ లోని గిరిజన భవన్ లో జరిగే ఆదివాసీ హక్కుల పోరాట సమితి తుడుం దెబ్బ మహా సభలను విజయవంతం చేయాలని తుడుం దెబ్బ రాష్ట్ర కో– కన్వీనర్ ఆగబోయిన రవి పిలుపునిచ్చారు.మంగళవారం మండలంలోని జన్ పాక గ్రామంలో ఆదివాసీ హక్కుల పోరాట సమితి తుడుం దెబ్బ ఉమ్మడి వరంగల్ జిల్లా మహాసభకు సంభందించిన కరపత్రాలను తోటి తెగ జిల్లా నాయకుడు సోయం రాజేందర్(తోటి) అధ్యక్షతన తుడుందెబ్బ మహాసభ కరపత్రాలను విడుదల చేశారు.ఈ సందర్భంగా రాష్ట్ర కో – కన్వీనర్ ఆగబోయిన రవి మాట్లాడుతూ ఎస్టీ వర్గీకరణ ఆవశ్యకత,ఆదివాసీలలోనీ తెగలు ఎదుర్కొంటున్న సమస్యలు,భవిష్యత్తు ఉద్యమ కార్యాచరణ పై మహాసభలలో చర్చించారు.ఉమ్మడి వరంగల్ జిల్లా లోనీ ఆదివాసీ సమాజంలోని 9 తెగలు పూర్తి స్థాయిలో హాజరయి రాష్ట్రవ్యాప్తంగా ఉన్న సమస్యల్ని ముఖ్యమంత్రి దృష్టి వరకు తీసుకువెల్లేలా ఉద్యమించాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో తుడుం దెబ్బ కో – కన్వీనర్ సోయం రాజేందర్, సిద్ధబోయిన లక్ష్మినారాయణ(జూనియర్), ఉమ్మడి వరంగల్ జిల్లా తోటి తెగ అధ్యక్షులు గుర్రం రఘు,ప్రధాన కార్యదర్శి గుర్రం మధు,గౌరవ సలహాదారులు సోమ



సాంబయ్య(బీసీపీ), గేడెం రవీందర్, ఉపాధ్యక్షుడు గుర్రం హరీష్,ప్రచార కార్యదర్శి సోయం శరత్ బాబు,తోటి తెగ పరపతి సంఘం కోశాధికారి సోమ నాగరాజు ,కార్యవర్గ సభ్యులు గేడేం కార్తీక్ ,సోమ జగదీశ్వర్,కుమ్రం శ్రీనివాస్,సోమ శ్రీనివాస్ పాల్గొన్నారు

# ప్రతి నిరుపేద కుటుంబానికి సంక్షేమ పథకాలు అందజేయడమే ప్రభుత్వ లక్ష్యం

### ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు

శాయంపేట, జనవరి 21, మేజర్ న్యూస్ సూర్య : ప్రతి నిరుపేద కుటుంబానికి సంక్షేమ పథకాలు అందించడమే లక్ష్యంగా పెట్టుకున్న ప్రజా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఈనెల 26 నుండి అమలు చేయనున్న నాలుగు సంక్షేమ పథకాలైన రైతు భరోసా, ఇందిరమ్మ ఇండ్లు, ఆహార భద్రత కార్డులు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాలను ప్రజా ప్రభుత్వంలో అర్హులైన లబ్ధిదారులందరికీ అందేలా చూస్తామని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. మంగళవారం మండలంలోని తహారాపూర్(మాందారిపేట) గ్రామంలో రైతు భరోసా, ఇందిరమ్మ ఇండ్లు, ఆహార భద్రత కార్డులు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాల లబ్ధిదారుల ఎంపికపై గ్రామ పంచాయతీ ఆవరణలో గ్రామ కార్యదర్శి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గ్రామ సభలో ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఈనెల 26 నుండి నాలుగు పథకాలను ప్రారంభించనున్నదని, పథకాల అమలులో భాగంగా 21 నుండి 24వ తేదీ వరకు నిర్వహించే అన్ని గ్రామ సభలలో కొత్త రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లు,రైతు భరోసా నాలుగు స్కీములపై లిస్టు చదివి వినిపిస్తారని, లిస్టులలో పేరు లేనివారు, బ్రతుకుతెరువు కోసం వలస వెళ్లినవారు ఈరోజు గ్రామ సభలో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. కొత్తగా ప్రారంభించబోయే నాలుగు పథకాలు ఓ అద్భుతమని కార్యక్రమం అని, ఈ కార్యక్రమం చరిత్రలో నిలిచిపోతుందని



ఎమ్మెల్యే అన్నారు. రాబోయే నాలుగేళ్లలో పేదవాడి సొంతింటి కల నెరవేర్చే దిశగా ప్రజా ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్ల కార్యక్రమం చేపట్టినట్లు ఎమ్మెల్యే తెలిపారు. జాబ్ కార్డు పొంది వందరోజుల పనికి పోయే భూమిలేని నిరుపేదలకు గ్రామసభలో పెట్టుకున్న దరఖాస్తు పరిశీలించి నెలకు రూ,,1000 చొప్పున సంవత్సరానికి రూ,, 12000 నుండే జమ చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో కల్వల సత్యనారాయణ, ఎంపీడీవో ఫణి చెంద్ర, ఏవో గంగాజమున, పరకాల మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మారేపల్లి రవీందర్, మాజీ జెడ్పిటిసి చల్లా చక్రపాణి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ పోలేపల్లి శ్రీనివాస్ రెడ్డి, నాయకులు చిందం రవి, ఇందిరమ్మ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# అలకనంద రాథోడ్ కు ఎన్టీఆర్ పురస్కారం

మల్హర్, జనవరి 21 మేజర్ న్యూస్ సూర్య : స్వరమాలిక కల్చరల్ అకాడమీ ఆహ్వానం మేరకు వారి ఆధ్వర్యంలో ఈనెల 18న ఖమ్మం జిల్లాలోని ఎన్టీఆర్ పార్కు లకారం ట్యాంక్ బండ్ ప్రాంగణంలో జరిగిన విశ్వ విఖ్యాత,నట సార్వభౌమ,నటరత్న, పద్మశ్రీ, స్వర్గీయ శ్రీ నందమూరి తారకరామారావు 29వ వర్ధంతి సందర్భంగా సంగీత విభావరి కార్యక్రమంలో మండలంలోని ఆన్ సాన్ పల్లి గ్రామానికి చెందిన వర్ధమాన నృత్య కళాకారిని కుమారి బానోత్ అలకనంద రాథోడ్ తనదైన శైలిలో నృత్య ప్రదర్శనలు ఇస్తూ అందరిని ఆకట్టుకుని కార్యక్రమానికి ముఖ్య అతిధిగా విచ్చేసినటువండి ఖమ్మం మున్సిపాలిటీ మేయర్ పూనుకొల్లు నీరజ చేతుల మీదుగా ఎన్టిఆర్ స్మారక పురస్కారాన్ని అందుకున్నారు.భవిష్యత్తులో మరెన్నో వేదికలపై అద్భుతమైన నృత్య ప్రదర్శనలు ఇస్తూ జాతీయ,అంతర్జాతీయ పురస్కారాలు అందుకోవాలని అలకనందను ప్రముఖులు అభినందించారు.ఈ కార్యక్రమం లో స్వరమాలిక కల్చరల్ అకాడమీ అధ్యక్షులు మన్నెపల్లి మల్లికార్జున్, ఆర్గనైజర్ ఇసనపల్లి నగేష్,ముకుంద



చారిట్రబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు చెరుకూరి రాజి, మరియు సీనియర్ గాయని గాయకులు వి.వి.రెడ్డి, గణపతి,స్వప్న,కీర్తన,ప్రసన్న పాల్గొన్నారు.

# సూర్య క్యాలెండర్ ను ఆవిష్కరించిన జిల్లా రవాణాశాఖ అధికారి



### రోడ్డు ప్రమాదాలపై అవగాహన కల్పించండి

### జిల్లా రవాణా శాఖ అధికారి బరగాడి శ్రీనివాస్

ములుగు, సూర్యప్రతినిధి జనవరి 21 (మేజర్ న్యూస్ సూర్య): జిల్లా కేంద్రంలోని రవాణా శాఖ కార్యాలయంలో సూర్య 2025 క్యాలెండర్ ను జిల్లా రవాణా శాఖ అధికారి బరగాడి శ్రీనివాస్ ఆవిష్కరించారు. సూర్య ములుగు జిల్లా స్టాఫ్ రిపోర్టర్ అంకం వినయ్ కుమార్, ఏటూరు నాగారం ఆర్సి ఇన్చార్జి పెండ్యాల ప్రభాకర్ ఆధ్వర్యంలో క్యాలెండర్ ఆవిష్కరణ జరిగింది. జాతీయ రోడ్డు భద్రత వారోత్సవాలు జరుగుతున్న నేపథ్యంలో రోడ్డు భద్రతపై ప్రమాదాల నివారణకు పత్రికలు తమ వంతు పాత్ర పోషించాలని ఈ సందర్భంగా ఆయన కోరారు. వాహనదారుల్లో పూర్తిస్థాయిలో అవగాహన కలిగించేందుకు పత్రికలు సహకరించాలని కోరారు.

అవగాహన లేక నిత్యం రోడ్డు ప్రమాదాలకు గురై వేలాది మంది కుటుంబాలు రోడ్డున పడుతున్నాయని అటువంటి వారికి పత్రికలు తమవంతుగా అవగాహన, చైతన్యం కలిగించే విధంగా స్ఫూర్తిని నింపాలని కోరారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ మోటర్ వెహికల్ ఇన్స్పెక్టర్ వినోద్ రెడ్డి పాల్గొన్నారు




# అర్హులందరికీ న్యాయం చేయడానికే గ్రామ సభలు

### సంక్షేమ పథకాలు అమలుకు రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉంది

### ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు, కలెక్టర్ రాహుల్ శర్మ



గణపురం ,జనవరి 21 మేజర్ న్యూస్ సూర్య:అర్హులందరికీ న్యాయం చేయడానికే గ్రామ సభలు నిర్వహించడం జరుగుతుందనిసంక్షేమ పథకాలు అమలుకు రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు, కలెక్టర్ రాహుల్ శర్మ లు అన్నారు మంగళవారం మండలంలోని కర్కపల్లిలో నిర్వహించిన ప్రజాపాలన .. గ్రామసభలో జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మతో కలిసి ఎమ్మెల్యే పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఈ నెల 26 నుండి ప్రతిష్టాత్మకంగా అమలు చేయనున్న రైతు భరోసా, ఇందిరమ్మ ఇండ్లు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రేషన్ కార్డులు జారీకి ఈ నెల 16 నుండి 20వ వరకు అధికారులు క్షేత్రస్థాయిలో విచారణ చేశారని సంబంధిత జాబితాను ఖరారు చేసేందుకు ప్రజల అభిప్రాయ సేకరణకు ప్రజాపాలన గ్రామ సభలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అర్హులైన లబ్ధిదారులందరికీ సంక్షేమ ఫలాలు అందించేందుకు ప్రజల. మధ్యలో ఎంపిక జరగాలని నిష్పక్షపాతంగా గ్రామసభలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. పథకాల అమలులో భాగంగా 21 నుండి 24 వరకు నిర్వహించే గ్రామ సభల్లో గ్రామస్థులను ఇందిరమ్మ కమిటీలను భాగస్వాములను చేస్తున్నామని అన్నారు. నియోజకవర్గానికి 3500 ఇళ్ళు ఇస్తున్నామని, రానున్న నాలుగేళ్ల కాలంలో ప్రతి పేదవాని సొంతింటి కలను నెరవేర్చేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్లు నిర్మాణ కార్యక్రమం చేపట్టినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారులు చిన్నయ్య డాక్టర్ కుమారస్వామి తాసిల్దార్ మధురకవి సత్యనారాయణ స్వామి, ఎంపీడీవో యల్ భాస్కర్ మార్కెట్ కమిటీ చైర్మన్ కిష్టయ్య వైస్ చైర్మన్ రేపాక రాజేందర్ రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# బాధిత కుటుంబానికి క్వింటా బియ్యం అందజేసిన గాండ్ల రాజు



స్టేషన్ ఘనపూర్, జనవరి 21,మేజర్ న్యూస్(సూర్య):జనగామ జిల్లా స్టేషన్ ఘనపూర్ మండలం చాగల్లు గ్రామానికి చెందిన మారేడుపాక వేణు ఇటీవల అనారోగ్య కారణాలతో మృతి చెందారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకుడు గాండ్ల రాజు బాధిత కుటుంబ సభ్యులకు క్వింటా బియ్యం మంగళవారం అందజేశారు.ఈ కార్యక్రమంలో నీల సోమన్న, సత్తు రవి, సత్తు రాజు , సత్తు కుమార్, సత్తు వేణు,గాండ్ల సారంగం, రమేష్ మినుకూరి రమేష్, వేముల అన్నమయ్య, గుర్రం సతీష్, చెరుపల్లి రాములు తదితరులు పాల్గొన్నారు.

# అర్హులందరికీ ప్రభుత్వ పథకాలు








## హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావిణ్య

హసన్ పర్తి, జనవరి 21, మేజర్ న్యూస్ సూర్య: అర్హులందరికీ ప్రభుత్వ పథకాలు అందుతాయని హనుమకొండ జిల్లా కలెక్టర్ పి. ప్రావిణ్య తెలిపారు. మంగళవారం హనుమకొండ జిల్లా హసన్ పర్తి మండలం నాగారం గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద రాష్ట్ర ప్రభుత్వం అమలు చేయనున్న రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, కొత్త రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు పథకాలకు లబ్ధిదారుల ఎంపిక కోసం ప్రజా పాలన గ్రామ సభను నిర్వహించారు. సభా కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ హాజరయ్యారు. గ్రామపంచాయతీ కార్యాలయం లో రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, కొత్త రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు పథకాలకు దరఖాస్తు చేసుకునేందుకు ఏర్పాటు చేసిన హెల్ప్ డెస్క్ లను కలెక్టర్ పరిశీలించారు. ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డు, రైతు భరోసా పథకాలకు సంబంధించిన ముసాయిదాను కలెక్టర్ సమక్షంలో పంచాయతీ కార్యదర్శి ప్రశాంతి చదివి వినిపించారు. ఆయా పథకాల కోసం దరఖాస్తు చేసుకున్న వారి ముసాయిదా ను గ్రామ సభ ఆమోదం పొందిన తరువాత అర్హుల జాబితా ఎంపిక చేయడం జరుగుతుందన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రావిణ్య మాట్లాడుతూ అర్హులైన ప్రతి ఒక్కరికి నాలుగు ప్రభుత్వ పథకాలైన రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు పథకాలు అందుతాయన్నారు. వ్యవసాయ యోగ్యం కానీ భూములను గుర్తించిన తదుపరి వ్యవసాయ యోగ్యమైన భూములకు రైతు భరోసా అందుతుందన్నారు. ఉపాధి హామీ జాబ్ కార్డు ఉన్న అర్హులైన వారందరికీ ఇందిరమ్మ ఆత్మీయ భరోసా ప్రభుత్వం అందిస్తుందన్నారు. నాలుగు ప్రభుత్వ పథకాల కోసం ముసాయిదాలో పేర్లు లేనట్లయితే గ్రామపంచాయతీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన హెల్ప్ డిస్క్ ల వద్ద దరఖాస్తు చేసుకోవాలని గ్రామస్తులకు సూచించారు. ప్రభుత్వ పథకాల కోసం దరఖాస్తుల స్వీకరణ ప్రక్రియ నిరంతరం కొనసాగుతుంద న్నారు. ప్రభుత్వ పథకాలైన రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, కొత్త రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు పథకాల కోసం దరఖాస్తు చేసుకునేందుకు గ్రామపంచాయతీ కార్యాలయం లో ఏర్పాటు చేసిన హెల్ప్ డెస్క్ ల వద్ద ప్రజలు పథకాల కోసం దరఖాస్తు చేసుకునేందుకు సిబ్బంది సహాయ పడాలన్నారు. దరఖాస్తు చేసుకున్న ప్రజల వివరాలను నమోదు చేసుకోవాలన్నారు. సమావేశంలో మండల ప్రత్యేక అధికారి, జిల్లా హార్టికల్చర్ అధికారి వెంకటేశ్వర్లు, డీఎల్పీవో గంగ భవాని, ఇంచార్జ్ ఎంపిడీవో కరుణాకర్ రెడ్డి, నాయబ్ తహసీల్దార్ రహీం పాషా,ఏపీవో విజయలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

## నైపుణ్య అభివృద్ధి కేంద్రం ఏర్పాటుకు చర్యలు

### జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద



వరంగల్ ప్రతినిధి జనవరి 21 ,మేజర్ న్యూస్ సూర్య: మహిళలను పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దుటకు జిల్లా కేంద్రంలో నైపుణ్య అభివృద్ధి కేంద్రం ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అధికారులను ఆదేశించారు. మంగళవారం జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో వి హబ్,సంబంధిత శాఖల అధికారులతో జిల్లాలో మహిళలకు పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దుటకు చేపట్టాల్సిన చర్యలపై కలెక్టర్ సమీక్షించి దిశా నిర్దేశం చేశారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని ఔత్సాహిక మహిళలకు ఆర్థిక స్వలంబన కల్పించేందుకు పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ ఆధ్వర్యంలో వివిధ కార్యక్రమాలు చేపట్టడం జరుగుతున్నదని ఆన్నారు. జిల్లా కేంద్రంలో వి హబ్ సహకారంతో నైపుణ్య అభివృద్ధి కేంద్రాన్ని ఏర్పాటు చేయాలన్నారు. జిల్లాలో పర్యాటక, పరిశ్రమలకు సంబంధించి ఔత్సాహిక మహిళల సభ్యులకు పరిశ్రమలు, వ్యాపారాలు, ఎంటర్ప్రెన్యూర్ గా ఎదిగేందుకు ఎక్కువ అవకాశాలు ఉన్నాయని తెలిపారు. మహిళలకు పిలిగిరి ఆర్ట్, లేస్లు తయారీ, గుర్రపు డెక్కల ద్వారా వస్త్రాల తయారీ, జొన్నల ద్వారా టీ కప్పుల తయారీ తదితరపై శిక్షణ ఇవ్వడానికి ప్రణాళిక బద్ధంగా చర్యలు తీసుకోవాలని అన్నారు. సమావేశంలో అదనపు కలెక్టర్ సంధ్యారాణి, డిఆర్ఓ విజయలక్ష్మి ,డి ఆర్ డి ఓ కౌసల్యాదేవి, డిపిఓ కల్పన, ఆర్డీఓ సత్యపాల్ రెడ్డి , వీ హబ్ సంచాలకులు జాహిద్ అక్తర్ షేక్, సహాయ సంచాలకులు ఊహ, డిపిఎం రేణుక, సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## లబ్ధిదారుల ఎంపిక నిరంతర ప్రక్రియ

### జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్



జనగామ అర్బన్, జనవరి 21, మేజర్ న్యూస్ సూర్య: లబ్ధిదారుల ఎంపిక అనేది నిరంతరం కొనసాగే ప్రక్రియ అని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అన్నారు. మంగళవారం జనగామ మండలంలోని శామీర్పేట్ గ్రామ పంచాయతీ పరిధిలో ప్రజాపాలన గ్రామ సభను ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం ఈ నెల 26న ప్రతిష్టాత్మకంగా రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, కొత్త ఆహార భద్రత కార్డులు (రేషన్ కార్డులు), ఇందిరమ్మ ఇళ్ల వంటి నాలుగు సంక్షేమ పథకాలను అమలు చేయనున్న నేపథ్యంలో ప్రజాపాలన గ్రామ సభలను ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. అర్హులకు ఈ పథకాల కింద సహాయం అందించాలనేది ప్రభుత్వ యొక్క ఉద్దేశ్యమని పేర్కొన్నారు. ఇందిరమ్మ ఆత్మీయ భరోసా కింద ప్రజా పాలనలో భాగంగా భూమి లేని వ్యవసాయ కూలీ కుటుంబాలకు సంవత్సరానికి 12000 అందించడం జరుగుతుందని, మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో నమోదు చేయబడి, 2023-24 ఆర్థిక సంవత్సరంలో కనీసం 20 రోజులు పని చేసిన భూమి లేని వ్యవసాయ కూలీ కుటుంబానికి ఈ ఆర్థిక సహాయం అందించడం జరుగుతుందని తెలిపారు.ఈ మేరకు ఇంకా మిగిలిపోయిన అర్హులైన లబ్ధిదారుల నుంచి దరఖాస్తులను స్వీకరించి వారిని కూడా ఈ పథకంలో చేర్చడం జరుగుతుందని వివరించారు. వ్యవసాయ అభివృద్ధి, రైతు సంక్షేమమే ప్రభుత్వం మొదటి ప్రాధాన్యత అంశంగా రైతు భరోసా పథకం కింద పంట పెట్టుబడి సహాయాన్ని ప్రతి సంవత్సరం ఎకరాకు రూ.12,000కు పెంచడం జరిగిందని, వ్యవసాయ యోగ్యమైన అన్ని భూములకు ఈ సహాయాన్ని అందించేందుకు నిర్ణయించిందని అన్నారు. వ్యవసాయ యోగ్యం కాని భూములకు ఈ సహాయం వర్తించదని, అర్హులైన రైతులందరూ ఈ పంట పెట్టుబడి సహాయాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కొత్త ఆహార భద్రత కార్డుల (రేషన్ కార్డులు) కింద ప్రభుత్వం దగ్గరున్న వివరాల ఆధారంగా రేషన్ కార్డు లేని నిరుపేదలను గుర్తించి అర్హులైన నిరుపేద లందరికీ కొత్త రేషన్ కార్డుల పంపిణీ చేయడం జరుగుతుందని,



మీ-సేవా ద్వారా రేషన్ కార్డుల్లో అదనపు కుటుంబ సభ్యులను చేర్చడానికి వచ్చిన దరఖాస్తులు గ్రామ సభల ద్వారా ఆమోదించుకొని, అదనపు కుటుంబ సభ్యులను చేర్చడం జరుగుతుందని తెలిపారు. ఎవరైనా కొత్తగా దరఖాస్తులు ఇవ్వదలచుకుంటే, వాటిని కూడా స్వీకరించి, పరిశీలన చేయడం జరుగుతుందని, అదే విధంగా గ్రామ సభలకు హాజరుకాలేని వారు మండల కేంద్రంలో, ప్రజాపాలన సేవా కేంద్రాల్లో కూడా దరఖాస్తులు ఇవ్వవచ్చని, వీటిని కూడా పరిశీలించి, అర్హులందరికీ రేషన్ కార్డులు జారీ చేయడం జరుగుతుందని వెల్లడించారు. ఇందిరమ్మ ఇళ్ల పథకం కింద గత గ్రామ సభలో ఇళ్లు లేని వారి నుంచి దరఖాస్తులను స్వీకరించి, క్షేత్ర స్థాయిలో పరిశీలించడం జరిగిందని, క్షేత్ర పరిశీలనలో ఇంటి స్థితిగతులను, ఇప్పుడు నివసిస్తున్న ఇంటి కప్పు వివరాలు, ఇల్లు నిర్మించుకోవడానికి కావల్సిన స్థలాన్ని పరిశీలించి, చిత్రాలు కూడా తీసుకోవడం జరిగిందని, 40 ఏళ్ల లోపు యువ వితంతువులు, పారిశుద్ధ్య కార్మికులు, దివ్యాంగులు, భూమి లేని నిరుపేదలు (ఉపాధి హామీ కూలీలు), ట్రాన్స్ జెండర్ లను ప్రత్యేకంగా గుర్తించడం జరిగిందని అన్నారు. ఇల్లు కట్టుకునేందుకు స్థలం ఉన్న వారిది ఒక జాబితాగా, స్థలం లేని వారిది రెండవ జాబితాగా ఈ గ్రామసభల్లో ప్రదర్శించడం జరిగిందని, ఇందులోని వివరాలను సరిచూసుకోవాల్సిందిగా కోరారు. అభ్యంతరాలు ఏమైనా ఉంటే తెలియజేయాలని విజ్ఞప్తి చేశారు. ప్రజాపాలనలో దరఖాస్తు చేయనివారు, చేసినా కూడా ఈ జాబితాలలో పేరు లేనివారు గ్రామసభల్లో దరఖాస్తు చేసుకోవచ్చని, లేనిచో మండల,మున్సిపల్ కార్యాలయంలోని ప్రజాపాలన కేంద్రాల్లో దరఖాస్తు చేసుకోగలరని, అన్ని వివరాలు సేకరించిన తరువాత అర్హులైన అందరికి ఇళ్లు మంజూరు చేయడం జరుగుతుందని తెలిపారు. కార్యక్రమంలో ఎంపిడిఓ సంపత్ కుమార్, సంబంధిత శాఖ అధికారులు, సిబ్బంది, గ్రామ ప్రజలు, పోలీసు అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# పీఎం సూర్య ఘర్ పథకాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలి



## వరంగల్ విద్యుత్ శాఖ అధికారి... బిక్షపతి

రాయపర్తి జనవరి 21 (మేజర్ న్యూస్ సూర్య) : కేంద్ర ప్రభుత్వం ప్రతి ష్టాత్మకంగా చేపట్టిన పీఎం సూర్య ఘర్ పథకాన్ని రైతులు వినియోగదారులు సద్వినియోగం చేసుకోవాలని వరంగల్ రూరల్ విద్యుత్ శాఖ అధికారి బిక్షపతి కోరారు కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న పీఎం సూర్య ఘర్ పథకంలో భాగంగా మండలంలోని పోతిరెడ్డిపల్లి గ్రామం మొదటి విడుదలో పైలట్ గ్రామంగా ఎంపిక అయింది ఈ గ్రామాన్ని మంగళవారం వరంగల్ రూరల్ విద్యుత్ శాఖ అధికారి బిక్షపతి తన సిబ్బందితో కలిసి ఉమ్మడి పోతిరెడ్డిపల్లి గ్రామాన్ని సందర్శించారు ఈ సందర్భంగా డి ఈ బిక్షపతి మాట్లాడుతూ రానున్న రోజులలో విద్యుత్తు అవసరాలు ఎక్కువ కావడంతో అందుకు అనుగుణంగా ఈ పథకాన్ని కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెడుతుందన్నారు ఈ పథకంలో సోలార్ పవర్ సెట్ ద్వారా ప్రతి ఇంటికి రైతులకు విద్యుత్తును అందించనున్నట్లు ఆయన తెలిపారు ఈ అవకాశాన్ని ప్రతి ఒక్క వినియోగదారులు సద్వినియోగం చేసుకోని విద్యుత్ శాఖ అధికారులకు సహకరించాలని ఆయన కోరారు ఆయన వెంట వర్ధన్నపేట ఏడి నటరాజ్ రాయపర్తి ఏఈ పెద్ది రవళి రెడ్డి మైలారం సబ్



ఇంజనీర్ ముజఫర్ జూనియర్ లైన్మెన్లు శ్రీనివాస్ దయాకర్ సునీల్ ఆపరేటర్స్ మారం రాజు మామిళ్ళ నాగరాజు సిబ్బంది మహమ్మద్ అన్వర్ సురేందర్ అఖిల్ పురుషోత్తం రాజు రైతులు సర్జన్ కమలాకర్ వెంకటేశ్వర్లు మూన్య నాయక్ బుజ్జి తదితరులు పాల్గొన్నారు



# హనుమాన్ ఆరాధనతోనే అందరికీ సౌభాగ్యం

## హనుమాన్ ఉపాసకులు రాములు స్వామీజీ

గణపురం,రూరల్ జనవరి 21 మేజర్ న్యూస్ సూర్య: హనుమాన్ ఆరాధన ద్వారానే అందరికీ సకల సౌభాగ్యాలు కలుగుతాయని హనుమాన్ ఉపాసకులు గాదెపాక రాములు స్వామీజీ పేర్కొన్నారు. మంగళవారం గణపురం మండల కేంద్రంలోని దక్షిణముఖ ఆంజనేయస్వామి దేవాలయాన్ని వరంగల్ జిల్లా దుగ్గొండి మండ లంలోని ముద్దునూర్ గ్రామానికి చెందిన రాములు కాలి నడకన ఆలయాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా దేవాలయ అర్చకులు గోవర్ధన వేణుగోపాలచార్యులు పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అనం తరం రాములు మాట్లాడుతూ లోక కళ్యాణం కోసం కాలినడకన అన్ని దేవాలయాలను సందర్శించడం జరుగుతుందన్నారు ప్రపంచ శాంతి కోసం తాము తెలం గాణ జిల్లాలోని దేవాలయాల్లో 24 గంటల పాటు హను మాన్ చాలీసా పారాయణం జరుపుతున్నట్లు తెలిపారు. గత 2006లో దేశం సుభిక్షంగా ఉండాలని కోరుతూ 108 హనుమాన్ దేవాలయాల్లో విగ్రహాలకు, చందనంతో అలంకరణ చేసి ప్రత్యేక పూజలు జరిపి నట్లు ఆయన తెలిపారు. అ లాగే గత ఏడాది జూన్ 12 నుండి జూలై వరకు మౌన దీక్ష చేపట్టినట్లు తాను ఖమ్మం, కరీంనగర్, వరం గ ల్ జిల్లాల్లోని హను మాన్ దేవాలయాల్లో ఆరాధనలు చేస్తున్నట్లు పేర్కొన్నారు. ప్రతి వ్యక్తి నిత్యం భగవత్ ఆరాధన చేసి శాంతి మార్గంలో పయనించాలని ఆయన సూచించారు. కాలినడకన మరోసారి ఖమ్మం బయలుదేరి వెళ్తున్నట్లు ఆయన ఈ సందర్భంగా అన్నారు.

# ప్రజా పాలన గ్రామ సభలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి

## పాలకుర్తి నియోజకవర్గం స్పెషల్ ఆఫీసర్ సంధ్యారాణి



రాయపర్తి జనవరి 21 (మేజర్ న్యూస్ సూర్య) : రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న ప్రజా పాలన లో భాగంగా గ్రామసభల ద్వారా లబ్ధిదారుల ఎంపిక కార్యక్రమాన్ని గ్రామస్తులందరూ సద్వినియోగం చేసుకోవాలని పాలకుర్తి నియోజకవర్గం ప్రత్యేక అధికారి సివిల్ సప్లై జిల్లా అధికారిని సంధ్యారాణి కోరారు మంగళవారం మండలంలోని కొండూరు గ్రామంలో గ్రామ పంచాయతీ ఆవరణలో ఏర్పాటుచేసిన ప్రజాపాలన గ్రామ సభలో నియోజకవర్గ ప్రత్యేక అధికారి జిల్లా సివిల్ సప్లై అధికారుని సంధ్యారాణి పాల్గొన్నారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామాలలో నిరుపేదలందరికీ సంక్షేమ పథకాలు అందే విధంగా అధికారులు ప్రజాప్రతినిధులు చొరవ చూపాలన్నారు గ్రామాలలో ఇందిరమ్మ ఇల్లు ఇందిరమ్మ అభయ భరోసా రైతు భరోసా తో పాటు రేషన్ కార్డు జాబితా వివరాలను గ్రామస్తులకు చదివి వివరించారు రేషన్ కార్డు ప్రక్రియ అనేది నిరంతర ఉంటుందని ఒకవేళ ఈ జాబితాలో రానట్లయితే మండల కేంద్రంలో ఉన్న ప్రజాపాలన సేవా కేంద్రంలో మరల దరఖాస్తు చేసుకోవాలన్నారు గ్రామ సభలలో లబ్ధిదారుల ఎంపిక పారదర్శకంగా ఉండాలన్నారు చివరి లబ్ధిదారుల వరకు లబ్ధి చేకూరేలా ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలను అందించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు ప్రభుత్వం అందిస్తున్న ఈ అవకాశాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు ఈ కార్యక్రమంలో గ్రామ ప్రత్యేక అధికారి మండల పంచాయితీ అధికారి కూచన ప్రకాష్ రెవెన్యూ ఇన్స్పెక్టర్ చంద్రమోహన్ వ్యవసాయ విస్తీర్ణ అధికారిని కావ్య ఫీల్ అసిస్టెంట్ యాకూబ్ గ్రామపంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పశువులకు ఉచిత గర్భకోశ వ్యాధుల చికిత్స శిబిరం



స్టేషన్ ఘనపూర్, జనవరి 21,మేజర్ న్యూస్(సూర్య):జనగామ జిల్లా స్టేషన్ ఘనపూర్ మండలం కొత్తపల్లి గ్రామంలో జిల్లా పశు గణాభివృద్ధి సంస్థ అలాగే పశుసంవర్ధక శాఖ వారి ఆధ్వర్యంలో మం గళవారం ఉచిత గర్భకోశ వ్యాధుల చికిత్స శిబిరం నిర్వహించడం జరిగింది. ఈ శిబిరంలో ముఖ్యఅతిథిగా జిల్లా పశుగణాభివృద్ధి సంస్థ ఉమ్మడి వరంగల్ జిల్లా కార్యనిర్వాహణ అధికారి డాక్టర్ వి. రఘుబాబు హాజరై మాట్లాడారు. లింగ నిర్ధారణ వీర్యము అందు బాటులో ఉన్నదని దీని ద్వారా కేవలం ఆడదూడలుమాత్రమే పు ట్టుతాయని దీనిని రైతు సోదరులు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. స్టేషన్ ఘనపూర్ ఉత్తమ పాడి రైతు చింతకుంట్ల ఉపేందర్ రెడ్డి హాజరై పాడి పశుపోషణ గురించి రైతు సోదరులకు అవగాహన కల్పించారు .ఈ శిబిరానికి వచ్చిన పాడి పశువులకు స్థానిక పశువైద్యాధికారి పివిసి ఇప్పగూడెం డాక్టర్ బి.మౌనిక , పివిసి మడికొండ డాక్టర్ జి.కరుణాకర్ రెడ్డీ పశువులకు వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు అందజేశారు. ఈ శిబిరంలో 66 పశువులు రాగా 19ఎదకు రాని వాటికి 38దూడలకు నట్టల నివారణ మందులు, క్యాల్షియం లవణ మిశ్రమం ఇచ్చారు.అదేవిధంగా 11 గర్భకోశ వ్యాధులకు చికిత్సలు 3 కృత్రిమ గర్భధారణలు చేయడం జరిగింది. శిబిరంలో ఎల్.ఎస్ . ఏ .శ్రీనివాస్,ఏరియా గోపాలమిత్ర సూపర్వైజర్ వ్వై. రాజేశ్వర్ రావు, గోపాలమిత్రులు. జే.రాజేష్, ఎన్.భిక్షపతి, జి.రజాక్ , ఇంటాస్ ప్రతినిధి శ్రీధర్ గ్రామ పాడి రైతులు తదితరులు పాల్గొన్నారు.

## బడి ఈడు పిల్లలు ఆడుతూ పాడుతూ

# అక్షరాలు నేర్చుకోవాలి

### జిల్లా విద్యాశాఖ అకాడమిక్ మానిటరింగ్ అధికారి శ్రీనివాస్

స్టేషన్ ఘనపూర్, జనవరి21,మేజర్ న్యూస్(సూర్య):జనగాం జిల్లా స్టేషన్ ఘనపూర్ మండల పరిధిలో జరుగుతున్న బడి బయట ఉన్న పిల్లల గుర్తింపు కార్యక్రమాన్ని స్టేషన్ ఘనపూర్ డివిజన్ కేంద్రంలోని ఎస్సీ కాలనీలో జిల్లా విద్యాశాఖ అకాడమిక్ మానిటరింగ్ అధికారి శ్రీనివాస్ మంగళవారం పరిశీలించారు. ఎం ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బడీడు పిల్లలు ఆడుతూ పాడుతూ అక్షరాలు నేర్చుకున్నప్పుడే సంపూర్ణ అక్షరాస్యత లక్ష్యం నెరవేరుతుందనేది ప్రభుత్వ ఉద్దేశ్యమని పేర్కొన్నారు. కానీ గ్రామీణ ప్రాంతాల్లో ఎంతోమంది చిన్నారులు వివిధ కారణాలతో పాఠశాలకు దూరం అవుతున్నారనీ తెలిపారు. వీరు బాల కార్మికులుగా ఇతర పనులు చేస్తూ జీవితం గడుపుతున్నారన్నారు. దీంతో వారి జీవితం అంధకారంగా మారుతుండడంతోపాటు దేశ భవిష్యత్తుపై ప్రభావం చూపుతుందన్నారు. ఇలాంటి చిన్నారులకు ఆసరాగా నిలవాలన్నదే ప్రభుత్వ ఉద్దేశమన్నారు.అందులో భాగంగా ప్రభుత్వం ప్రతి సంవత్సరం విద్యాశాఖ ఆధ్వర్యంలో 6 నుండి 19 ఏండ్ల లోపు ఉన్న వారు బడి బయట ఎంత మంది ఉన్నారని దానిపై మండల విద్యాశాఖ సిబ్బందిచే సర్వే నిర్వహిస్తుంటారన్నారు. జనవరి 10 నుండి 25వ తేదీ వరకు సర్వే నిర్వహించాలని ప్రభుత్వ ఆదేశాలతో మండల విద్యాశాఖ అధికారులు పాఠశాలల సముదాయ ప్రధానోపాధ్యాయుల పర్యవేక్షణలో సిబ్బంది బలకార్మికులుగా పని చేస్తున్న పిల్లలను గుర్తించి పనిలో నిమగ్నమయ్యారని అన్నారు.సర్వేలో 6 నుండి 19 సంవత్సరాలు వయసు ఉండి బడిబాట పట్టని వారిని, ఐదేళ్ల నుండి అసలే పాఠశాలకు వెళ్లని వారిని బడి ఈడు ఉండి బడిలో చేరని వారు అలాగే వరుసగా 30 రోజులపాటు పాఠశాలకు వెళ్లకుండా డ్రాప్ అవుట్ గా ఉన్న వారిని గుర్తిస్తున్నారని తెలిపారు. క్షేత్రస్థాయిలో సిబ్బంది సర్వే చేస్తున్న క్రమంలో చదువుపై ఆసక్తిని పెంచేందుకు చిన్నారులకు వారి తల్లిదండ్రులకు అవగాహన కల్పించడం జరుగుతుందన్నారు.సర్వే పారదర్శక కోసం రోజువారీగా వివరాలను ప్రబంధు పోర్టల్ లో నమోదు చేస్తున్నారని, బడి బయట గుర్తించిన పిల్లలను ఒకే విద్యా సంవత్సరం నుంచి పాఠశాలలో చేర్పించనున్నారన్నారు.



బడి బయట ఉన్న చిన్నారులను గుర్తించేందుకు సిబ్బందికి అందజేసిన సర్వే పత్రంలో 33 అంశాలను పొందు పరిచారని విద్యార్థి తల్లిదండ్రులు, ఆధార్ కార్డు నెంబరు, మాతృభాష, చిరునామా, సెల్ ఫోన్ నెంబర్, చదువుకు దూరం కావడానికి గల కారణాలతో పాటు ఇతర వివరాలను సర్వే పత్రంలో నమోదు చేయాల్సి ఉంటుందన్నారు. ఆవాస ప్రాంతాల్లో ఎంత మంది బడికి దూరంగా ఉంటున్నారు పాఠశాలకు ఎందుకు వెళ్లడం లేదని పూర్తి వివరాలు తీసుకుంటున్నారనీ వివరించారు. ఈనెల 25 లోపు సర్వే పూర్తి చేయాలని ఆదేశాలు ఉన్నాయనమన్నారు. గుర్తించిన బడి బయట పిల్లల కోసం ప్రత్యేక అభ్యాసన కేంద్రాలను ఏర్పాటు చేసి వారి అభ్యాసన సామర్థ్యాలను పెంచి పాఠశాలలో చేర్పించనున్నామని తెలిపారు. అదేవిధంగా విద్యార్థులకు, తల్లి తండ్రులకు కౌన్సిలింగ్ నిర్వహించి బడికి హాజరు అయ్యేటట్లు చూస్తామని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి కొమురయ్య, పాఠశాలల సముదాయాల ప్రధానోపాధ్యాయులు మిసరగండ్ల సంపత్ కుమార్, హరిజనవాడ పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు జయమ్మ ఎంఆర్సి సిబ్బంది గిరి, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## డ్రగ్స్ రహిత సమాజాన్ని నిర్మించడమే పోలీసులు లక్ష్యం

### ప్రతి రోజూ విస్తృతంగా తనిఖీలు చేపడుతాం

### యువత మత్తుకు బానిస కావద్దు

### డ్రగ్స్ రహిత జిల్లాగా తీర్చిదిద్దడమే పోలీసుల లక్ష్యం

### చట్ట వ్యతిరేక కార్యక్రమాలకు పాల్పడితే చర్యలు తప్పవు

### పసరా ఎస్ఐ అచ్చ కమలాకర్

గోవిందరావుపేట, జనవరి 21 (మేజర్ న్యూస్ సూర్య): డ్రగ్స్ రహిత సమాజాన్ని నిర్మించేందుకు పోలీసులు విస్తృతంగా శ్రమిస్తున్నారని, బాధ్యతగల పౌరులు తమ వంతు సహకారం అందిస్తూ డ్రగ్స్ రహిత సమాజ నిర్మాణం కోసం సహకరించాలని పసర ఎస్సై అచ్చ కమలాకర్ కోరారు. మండలంలోని పస్రా గ్రామంలో మంగళవారం ములుగు జిల్లా ఎస్పీ శబరిష్ ఆదేశాల మేరకు పస్రా సీఐ గద్ద రవీందర్ సూచనల మేరకు ములుగు జిల్లా ను డ్రగ్స్ రహిత జిల్లాగా తీర్చిదిద్దడం పోలీసుల లక్ష్యంగా మంగళవారం స్థానిక ఎస్సై కమలాకర్ ఆధ్వర్యంలో పోలీస్ సిబ్బంది ప్రత్యేక



శిక్షణ పొందిన స్నిఫర్ డాగ్ తో బస్టాండు, చౌరస్తా, కిరాణం షాప్, పరిసర ప్రాంతాలలో విస్తృతంగా తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై కమలాకర్ మాట్లాడుతూ ప్రత్యేక శిక్షణ పొందిన స్నిఫర్ డాగ్ హత్యలు, దోపిడీల, చిక్కుముడులను విప్పడానికి గంజాయి డ్రగ్స్ ను, పేలుడు పదార్థాలను పసిగట్టి పట్టించడం జరుగుతుంద న్నారు. పోలీసుల అవసరాలకు తగ్గట్టు వీటిని ఉప యోగించడం జరుగుతుందన్నారు. నిత్యం ప్రతిరోజు మండలంలో విస్తృతంగా తనిఖీలు చేపట్టడం జరుగు తుందన్నారు. డ్రగ్స్ రహిత జిల్లాగా తీర్చిదిద్దడమే ఎస్పీ ముఖ్య ఉద్దేశమని, డ్రగ్స్ ను నిర్మూలించడం లక్ష్యంగా పోలీసుల ముఖ్య లక్ష్యం అన్నారు. గ్రామీణ ప్రాంత యువత మత్తు పదార్థాలకు బానిసై తమ బంగారు భవిష్యత్తును నాశనం చేసుకోవద్దని యువతకు సూచించారు. గంజాయి లాంటి మత్తు పదార్థాలు సరఫరా చేస్తున్న వ్యక్తుల సమాచారం తెలిస్తే పోలీసులకు తెలుపాలని. సమాచారం అందించిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతామని ఎస్ఐ తెలిపారు.



## కల్లుగీత కార్మిక సంఘం క్యాలెండర్ ఆవిష్కరణ



భూపాలపల్లి, రూరల్, జనవరి21 మేజర్ న్యూస్ సూర్య:భూపాలపల్లి మండలంలోని ఎస్ఎం కొత్తపెల్లి సోలిపేట తాటి వనంలో జిల్లా కల్లు గీత కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు బత్తిని శివ శంకర్ గౌడ్ ఆధ్వర్యంలో మంగళవారం కల్లుగీత కార్మిక సంఘం నూతన 2025 క్యాలెండర్ ను ఆవిష్కరించారు. ఈ కార్య క్రమానికి ముఖ్య అతిధిగా జిల్లా ఎక్సైజ్ సూపరింటెండెంట్ వేముల శ్రీనివాస్, సేఫ్టీ కిట్ ట్రేడర్ రాష్ట్ర కోఆర్డినేటర్ బెల్లంకొండ వెంకటేశ్వర్లు గౌడ్ గౌడ సంఘం జిల్లా అధ్యక్షులు శ్రీపతి ప్రభాకర్ గౌడ్ ఎక్సైజ్ ఎస్సై షేక్ రబ్బానీ,కల్లుగీత సొసైటీ అధ్యక్షులు రఘుపతి గౌడ్ గీతకార్మిక జిల్లా నాయకులు కోడెపాక సాంబయ్య గౌడ్ తిరుపతి గౌడ్ మామిండ్ల శ్రీనివాస్ గౌడ్ మండ గోపి గౌడ్ వివిధ గ్రామాల సూసైటి సంఘాల అధ్యక్షులు పాల్గొన్నారు.

## బాధితురాలి వైద్య ఖర్చులకు

## 3 లక్షల ఎల్ఓసి అందజేత

మల్హర్, జనవరి 21 మేజర్ న్యూస్ సూర్య: మండలంలోని రుద్రారం గ్రామానికి చెందిన సంగెం సుశీల గుండె జబ్బుతో బాధపడుతూ వైద్య చికిత్స కోసం నిమ్స్ ఆస్పత్రిలో చికిత్స పొందుతూ సహాయం కోసం రాష్ట్ర ఐటి పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు కు తెలుపుగా వెంటనే స్పందించి రూ 3 లక్షల ఎల్ఓసిని మంజూరు చేపించారు. కాగా మంజూరైన ఎల్ఓసిని మంగళవారం మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు ఆసుపత్రి సహా యకులు హైదరాబాద్ లోని క్యాంపు కార్యాలయంలో బాధితురాలి కుటుంబ సభ్యులకు అందజేశారు. వైద్య ఖర్చులకు రూ 3 లక్షల ఎల్ఓసిని మంజూరు చేపించి తమకు అండగా నిలిచిన మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు కు సంగెం సుశీల కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలియజేశారు.



## ఇంగ్లీష్ ఒలంపియాడ్ లో ప్రతిభ కనబరిచిన

## జెడ్పిహెచ్ఎస్ రామన్నగూడెం విద్యార్థిని కే. సుష్మా



ఏటూరునాగారం. జనవరి 21మేజర్ న్యూస్ సూర్య: జిల్లా ఆధ్వర్యంలో జిల్లా స్థాయి ఇంగ్లీష్ లాంగ్వేజ్ టీచర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఇంగ్లిష్ ఒలంపియాడ్ మరియు ఉపాన్యాసం కాంపిటీషన్లో జడ్పీహెచ్ఎస్ రామన్నగూడెం పాఠశాలకు చెందిన కె సుష్మ శ్రీ 9 వ తరగతి విద్యార్థిని రాత పరీక్ష లో తృతీయ బహుమతి సాధించడం జరిగింది, ఈ సందర్భంగా గైడ్ టీచర్ కోడి వెంకటేశ్వర్లు స్కూల్ అసిస్టెంట్ ఇంగ్లీష్, మరియు విద్యార్థిని శుష్మశ్రీ లను పాఠశాల హెడ్ మాస్టర్ కొయ్యడ మల్లయ్య శుభాకాంక్షలు మరియు అభినందనలు తెలియచేసారు.

# గ్రామసభలో అధికారులపై విరుచుకుపడ్డ బాధిత ప్రజలు

## రసాభాసగా మారిన గ్రామసభ

నెల్లికుదురుజనవరి 21 మేజర్ న్యూస్(సూర్య) : ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజాపాలన కార్యక్రమాలలో భాగంగాప్రభుత్వం అమలు చేసే కొత్త పథకాలకుఅర్హులను ఎంపిక చేసేందుకు నిర్వహించిన గ్రామసభలో మంగళ వారం మునిగల వీడు గ్రామంలో ప్రభుత్వం చేసిన సర్వేలో ఉన్నటువంటి పేర్లుతోఅర్హులు అనర్హులు తేడా లేకుండాఎంపిక చేశారు అంటూగ్రామస్తులు గ్రామసభలో గందరగోళాన్ని సృష్టించారు.గ్రామస్తుల ఆందోళన ఉధృతంగా మారడంతో పోలీసులుగ్రామానికి చేరుకొని ఆందోళన చేస్తున్న గ్రామస్తులను శాంతింప చేశారు.ఇప్పటికైనా అధికారులవద్దఉన్న జాబితాను తీసివేసి అర్హులైన వారి పేర్లు జాబితాలో చేర్చి ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలు అర్హులైన నిరుపేదలకుచెందాలని అన్నారు.గ్రామ సభకువచ్చినగ్రామప్రజలు ఎండలో ఉండవలసి వచ్చిందని,కనీసం తాగడానికి నీటి సదుపాయం కల్పిం చలేకపోయారనిగ్రామస్తులు వాపోయారు. ఆలేరు గ్రామసభలో వర్షాకాలంలో అధికంగా కురిసిన వర్షాలకుచెరువు కట్ట తెగిపోయి పంట పొలాలుకొ ట్టుకుపో యిన రైతులకు పూర్తిస్థాయిలో నష్టపరిహారం చెల్లించ కపోవడంతో గ్రామ సభలోసంబంధిత అధికారులనురైతులు నిలదీశారు .ప్రభుత్వంఅందించే నష్టపరిహారాని కైనా సంక్షేమ పథకాలైనఅర్హులైనవారికి మాత్రమే చెందాలని గ్రామస్తులుఆవేదనవ్యక్తం చేశా రు. ఈ కార్యక్రమంలోమండల ప్రత్యేక అధికారి మరియన్న,గ్రామప్రత్యేక అధికారి సోమశ్రీనివాస్,మండల డిప్యూటీ తాసిల్దార్ తరంగిణి,మునిగలవీడు పంచాయతీ కార్యదర్శి గుగులోతు మగ్న,ఫీల్ అసిస్టెంట్ భూక్యా రవి,ఆలేరు ప్రత్యేక అధికారి యాస్మిన్,గ్రామసభ బృందంఅధికారులు అబ్దుల్ రెహమాన్,పంచాయతీ కార్యదర్శి మణిదీప్ తదితరులు పాల్గొన్నారు.







# ప్రజాపాలన గ్రామ సభల్లో దరఖాస్తుల స్వీకరణ

### అర్హులైన ప్రతి ఒక్కరికీ పారదర్శకంగా పథకాలు అమలు

### సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్

మల్హర్, జనవరి 21 మేజర్ న్యూస్ సూర్య: మండలంలోని చిన్నతూండ్ల దుబ్బపేట, అడ్వాలపల్లి గ్రామా పంచాయతీల్లో అధికారులు మంగళవారం ఇందిరమ్మ ఇళ్లు, రైతు బరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రేషన్ కార్డుల పథకాలకు అర్హులైన వారి నుండి ప్రజాపాలనలో భాగంగా లబ్ధిదారుల నుండి దరఖాస్తులు స్వీకరించారు. ఈ సందర్భంగా గ్రామ సభల నిర్వహణను కాటారం సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్ హాజరై పరిశీలించారు. వారు మాట్లాడుతూ అర్హులైన ప్రతి ఒక్కరికీ పారదర్శకంగా పథకాలు అమలు చేస్తామని సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్ తెలిపారు తెలిపారు. పథకాల అమలు పకడ్బందీగా నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ప్రత్యేక అధికారులు ఎంపిడిఓ శ్యామ్ సుందర్, ఎంపిఓ విక్రమ్ కుమార్, ఏఓ శిరీషతో పాటు పంచాయతీ కార్యదర్శులు ప్రజలు పాల్గొన్నారు.

# దరఖాస్తుల స్వీకరణ నిరంతర ప్రక్రియ

### డిఆర్ఓ విజయలక్ష్మి

గీసుగొండ జనవరి 21 మేజర్ న్యూస్ (సూర్య): తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్లు, రైతు భరోసా,ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రేషన్ కార్డుల జారీ నిరంతర ప్రక్రియ అని వరంగల్ జిల్లా రెవెన్యూ డివిజనల్ అధికారి విజయ లక్ష్మి అన్నారు. అర్హుల ఎంపిక, లబ్ది దారుల నుండి దరఖాస్తుల స్వీకారం కార్యక్రమాన్ని గీసుకొండ లో మంగళవారం ఆమె పరిశీలించారు. ఈ సంధర్భంగా డి అర్ ఓ విజయ లక్ష్మి మాట్లాడు తూ అర్హత జాబితాల లో లేకున్నా గ్రామ స్థాయి అధికారులు, మండల స్థాయి అధికారులు దరఖాస్తులును నిరంతరం స్వీకరిస్తారని ఆమె అన్నారు. అర్హుల ఎంపికలో భాగంగా మండలములోని మచ్చాపూర్,విశ్వనాథపురం,గీసుకొండ,ఎలుకుర్తి, అనౌతారం గ్రామాల్లో గ్రామసభలు నిర్వహించి అర్హుల జాబితాను చదివి, కొత్త దరఖాస్తులను స్వీకరించారు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి డి సురేష్, ఎంపిడిఓ వి. కృష్ణవేణి, తహశీల్దార్ రియాజుద్దిన్, ఎంపిఓ ప్రభాకర్, ఏవో హరీ ప్రసాద్ బాబు, వెటర్నరీ డాక్టరు శ్రీకాంత్ రెడ్డి,శ్రీనివాస్, ఎపివో చంద్రకాంత్,ఎపీయం సురేష్ కుమార్, ఎ యస్ ఓ ఉదయ శ్రీ, ఆర్ ఐసాంబయ్య, పంచాయితి కార్యదర్శులు శ్రీధర్ ,సునీత,చిత్తరంజన్,ప్రశాంత్, నరేష్ తదితరులు



పాల్గొన్నారు.తాజాగా మచ్చాపూర్ లో 192,గీసుకొండ 321, విశ్వనాదపురం 373,ఏలుకూర్తి 338, అనౌతరం 60 ధరకాస్తు స్వీకరించి నట్లు మండల అధికారులు తెలిపారు. ఆయా గ్రామాల్లో ఇందిరమ్మ కమిటీ మెంబర్లు,మాజీ సర్పంచులు, వివిధ పార్టీల నాయకుల పాల్గొన్నారు.

# ప్రభుత్వ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికి అందేలా చూస్తాం




## దీప్తి జీవాంజికి మరో అవార్డు వరించిన సందర్భంగా శుభాకాంక్షలు తెలియజేసిన వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు

వర్ధన్నపేట.జనవరి21(మేజర్ న్యూస్ సూర్య): పారా ఒలంపిక్ అథ్లెటిక్ లో 3వ స్థానం సాధించి ఇటీవల రాష్ట్రపతి ద్రౌపతి ముర్ము చేతుల మీదగా అర్జున అవార్డు అందుకున్న వర్ధన్నపేట నియోజకవర్గ పర్వతగిరి మండల పరిధిలోని కల్లెడ గ్రామానికి చెందిన ముద్దుబిడ్డ దీప్తి జీవాంజి కి మరో అవార్డు తెలంగాణ గవర్నర్ అవారడ్స్ ఫర్ ఎక్సలెన్స్ అవార్డు 2 లక్షల రూపాయల నగదు జ్ఞాపిక కు ఎంపికై ఈనెల 26 గణతంత్ర దినోత్సవం రోజున మన రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ చేతుల మీదుగా అవార్డు అందుకోబోతున్న దీప్తి జీవాంజి కి శుభాకాంక్షలను వర్ధన్నపేట ఎమ్మెల్యే విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు తన క్యాంపు కార్యాలయంలో ప్రకటన రూపంలో తెలిపారు

## మొరం ట్రాక్టర్,బైక్ ఢీ - పంచాయతీ కార్యదర్శి మృతి



రేగొండ, జనవరి 21, మేజర్ న్యూస్ (సూర్య): మొరం ట్రాక్టర్ ఢీకొని పంచాయతీ కార్యదర్శి మృతి చెందిన సంఘటన రేగొండ మండల కేం ద్రంలో మంగళవారం సాయంత్రం జరిగింది. పోలీసులు తెలిపిన వివ రాల ప్రకారం... మండ లంలోని తిరుమలగిరి గ్రామానికి చెందిన గంగుల చంద్రారెడ్డి పంచాయతీ కార్యదర్శి గా మండలంలోని నారాయణపురం గ్రామంలో విధులు నిర్వర్తిస్తున్నాడు. ఈ క్రమంలో విధులు ముగించుకొని ఇంటికి వెళ్తుండగా రాంగ్ రూట్లో వస్తున్న మొరం ట్రాక్టర్ ఢీకొని తీవ్ర గాయాల పాలయ్యాడు. స్థానికులు గమనించి 108లో ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గమధ్యలో మృతి చెందినట్లు మృతుని కుటుంబ సభ్యులు తెలిపారు. పోలీసుల సంఘటన స్థలానికి చేరుకొని దర్యాప్తు చేపట్టినట్లు ఎస్సై సందీప్ కుమార్ తెలిపారు.




### పరకాల మున్సిపల్ చైర్ పర్సన్ సోదా అనిత రామకృష్ణ

పరకాల, జనవరి 21 మేజర్ న్యూస్ సూర్య: ప్రజా పాలన ప్రభుత్వ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికి అందేలా చూస్తామని పరకాల మున్సిపల్ చైర్పర్సన్ సోదా అనిత రామకృష్ణ అన్నారు. మంగళవారం పరకాల మున్సిపల్ పరిధిలో జరిగిన మొదటి రోజు ప్రజా పాలన ప్రభుత్వ పథకాల వార్డు సభలు నిర్వహించారు. వార్డు సభలలో పాల్గొన్న మున్సిపల్ చైర్ పర్సన్ షో ద అనిత రామకృష్ణ మాట్లాడుతూ మాట్లాడుతూ ఇందిరమ్మ రాజ్యం ప్రజా పాలన ప్రభుత్వం తోనే సాధ్యమని అన్నారు. ఈ పథకాలు అర్హులైన ప్రతి ఒక్క కుటుంబానికి అందేలా చూస్తామని తెలిపారు. ఇది నిరంతర ప్రక్రియని, రేషన్ కార్డుల పేరు లేని వాళ్ళు






దరఖాస్తు చేసుకోవాలని వీరికి ప్రత్యేక కౌంటర్లు ఏర్పాటు చేశామని పేర్కొన్నారు. ప్రజా పాలన ప్రభుత్వ దరఖాస్తులు స్వీకరించి అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందేలా చూస్తామని అన్నారు. కార్యక్రమంలో పరకాల మున్సిపల్ వైస్ చైర్మన్ రేగూరి విజయపాల్ రెడ్డి, పరకాల మున్సిపల్ కమిషనర్ కె.సుష్మ , కౌన్సిలర్స్ దామెర మొగిలి, నల్లెల్ల జ్యోతి అనిల్ కుమార్, గొర్రె స్రవంతి, ఏకు రాజు, పంచగిరి జయమ్మ, పరకాల మున్సిపల్ కోఆప్షన్ మెంబర్స్ షబ్బీర్ ఆలీ, కాంగ్రెస్ పార్టీ పరకాల పట్టణ అధ్యక్షులు కొయ్యడ శ్రీనివాస్, ఇందిరమ్మ కమిటీ మెంబర్స్, పరకాల తహసిల్దార్ వెంకట భాస్కర్ , ఆర్ ఐ దామోదర్ , అగ్రికల్చర్ ఏఈఓ శైలజ , మున్సిపల్ అధికారులు పాల్గొన్నారు.

# ప్రజలకు ప్రభుత్వానికి మధ్య పత్రికలు వారధిగా ఉండాలి

## టేకుమట్లలో సూర్య దినపత్రిక నూతన క్యాలెండర్ ఆవిష్కరించిన తహసీల్దార్ విజయలక్ష్మి టేకుమట్ల ఎస్ఐ దాసరి సుధాకర్

టేకుమట్ల జనవరి 21 మేజర్ న్యూస్ సూర్య : ప్రజలకు ప్రభుత్వానికి మధ్య పత్రికలు వారదులుగా ఉండాలని టేకుమట్ల తహసిల్దార్ కె విజయలక్ష్మి, టేకుమట్ల ఎస్ఐ దాసరి సుధాకర్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కోటగిరి సతీష్ గౌడ్ అన్నారు. మంగళవారం టేకుమట్ల మండల కేంద్రంలో సూర్య విలేకరి మారేపల్లి రాజ కొమురయ్య ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన సూర్య దినపత్రిక 2025 నూతన క్యాలెండర్ను వారు ఆవిష్కరించారు. అనంతరం వారు మాట్లాడుతూ పత్రికలు ప్రజా విశ్వాసాన్ని పొందాలని, ఎప్పటికప్పుడు నిష్పక్షపాత వార్త కథనాలు ప్రచురించాలని, నిజాన్ని నిర్భయంగా చెప్పే పత్రికలుగా సమాజంలో పేరు తెచ్చుకోవాలని, ప్రజా సమస్యల వెలికితీతలో పత్రికలు వారదులుగా పనిచేస్తాయని, పాత్రికేయులు నిస్వార్ధ గా, స్వేచ్ఛా యుతంగా, నిజాయితీగా పనిచేయడం కోసం ఎల్లవేళలా ప్రజా సమస్యలపై నజర్ ఉండాలని, అవినీతిని ఎండగట్టే పత్రికలలో సూర్య పత్రిక ముం దంజలో ఉందని వారన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ లిబరేషన్



జయశంకర్ భూపాలపల్లి జిల్లా కార్యదర్శి మారేపల్లి మల్లేష్, యూత్ కాంగ్రెస్ జిల్లా మాజీ అధ్యక్షులు బండ శ్రీకాంత్, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు కత్తి సంపత్ గౌడ్, ఎంపీటీసీల ఫోరం మాజీ మండల అధ్యక్షులు సంగి రవి, సర్పంచుల ఫోరం మాజీ మండల అధ్యక్షులు గునిగంటి మహేందర్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు కొయ్యల చిరంజీవి, యూత్ కాంగ్రెస్ మండల నాయకులు బొల్లెపల్లి శ్రీకాంత్ గౌడ్, విద్యుత్ ఏఈ మణిదీప్, మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్ సంతోష్, సీనియర్ అసిస్టెంట్ విజయ్ కుమార్, పిఎసిఎస్ డైరెక్టర్ దొడ్ల కోటి, నాయకులు పెసరు రాజేష్, ఎంఎస్ఎఫ్



మండల అధ్యక్షులు మచ్చ శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.



**రాజకీయప్రలోభాలకులొంగకుండానిరుపేదలకు**

**సంక్షేమపథకాలు అందేలా చూడాలి**

**సిపిఎం మండల కార్యదర్శిసైదులు**

**ప్రజాసమస్యలపై అధికారులకు వినతిపత్రం అందజేత**



నెల్లికుదురుజనవరి 21 మేజర్ న్యూస్(సూర్య) అధికారులు రాజకీయ ప్రలోభాలకు లొంగకుండా అసలైన నిరుపేదలకుసంక్షేమ పథకాలుఅందెలచూడాలని సిపిఎం మండల కార్యదర్శి ఇసంపల్లి సైదులు అన్నారు.మంగళవారంమండలంలోనిమునిగలవీడుగ్రామంలోప్రజాపాలనల ోసభలో భాగంగా నిర్వహించిన గ్రామసభలోమండల డిప్యూటీ తహసిల్దార్,గ్రామ ప్రత్యేక అధికారికి గ్రామ సమస్యలపై సిపిఎంమండల కార్యదర్శి సైదులు వినతి పత్రంఅందజేశారు.అనంతరం ఆయన మాట్లాడుతూరైతు భరోసా,ఇందిరమ్మఇండ్లు,రేషన్ కార్డులు,మహిళలకు సంవత్సరానికి 12 వేల రూపాయలుఇవ్వాలని ప్రభుత్వాన్నిడిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలోబత్యం సత్యనారాయణ,మచ్చ వెంకన్న,ఎండి యాకూబ్,మహేష్ తదితరులు పాల్గొన్నారు.

**వాసవి క్లబ్, వాసవి వనిత, నూతన కార్యవర్గం ఎన్నిక**





మరిపెడ, జనవరి 21, మేజర్ న్యూస్ (సూర్య ): వాసవి క్లబ్ ఉమ్మడి వరంగల్ జిల్లా గవర్నర్ వేమిశెట్టి. కిషోర్ కుమార్, ఇంటర్నేషనల్ వాసవి క్లబ్ అధ్యక్షులు మాలే. యోగేశ్వరరావు ఆధ్వర్యంలో మంగళవారం మరిపెడ మున్సిపాలిటీ కేంద్రానికి చెందిన తల్లాడ. చంద్రమోహన్ ను మరిపెడ వాసవి క్లబ్ అధ్యక్షులుగా, ప్రధాన కార్యదర్శి- గర్రెపల్లి. నగేష్, కోశాధికారి- కటకం. కిషోర్, వాసవి వనిత క్లబ్ అధ్యక్షులు- తల్లాడ. స్వర్ణలత, ప్రధాన కార్యదర్శి- గర్రెపల్లి. హరిత, కోశాధికారి - కటకం. స్వాతి లను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ! పేద ప్రజలకు అండగా నిలుస్తూ మా వంతు సహాయ, సహకారాలు అందిస్తామని తెలిపారు. మా ఎన్నికలకు సహకరించిన వాసవి క్లబ్ సభ్యులందరికీ పేరుపేరునా కృతజ్ఞతలు తెలిపారు. ఈ ప్రమాణ స్వీకార మహెూత్సవంలో ఉప్పల.నాగేశ్వరరావు, గర్రెపల్లి. వెంకన్న, ఉప్పల. వెంకన్న, గర్రెపల్లి. సత్యనారాయణ, కటకం. కిషోర్, సకినాల.పురుషోత్తం, రామారావు, వుల్లి. విజయకుమార్, తల్లాడ. రాజు, తదితరులు పాల్గొన్నారు.

# గ్రామ స్పెషల్ ఆఫీసర్ పై చర్లపల్లి గ్రామ ప్రజలు ఆగ్రహం

**సంక్షేమ పథకాల లబ్ధిదారుల**

**ఎంపిక లో పేర్ల తొలగింపు పై మండిపాటు**

**స్పెషల్ ఆఫీసర్ పై ఎమ్మెల్యేకు**

**వినతి పత్రం రాసిన గ్రామస్తులు**

పరకాల రూరల్ జనవరి 21 మేజర్ న్యూస్: తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన నాలుగు సంక్షేమ పథకాలు ఇందిరమ్మ రైతు భరోసా. ఇందిరమ్మ ఆత్మీయ భరోసా. నూతన రేషన్ కార్డ్. ఇందిరమ్మ గృహం. జనవరి 26వ తేదీన అమలు చేయాలని లక్ష్యంతో ముందస్తు సంక్షేమ పథకాలకు అర్హులైన లబ్ధిదారుల నివేదికలు తయారు చేయించి గ్రామసభలు రాష్ట్రవ్యాప్తంగా 21వ తేదీ నుండి ఏర్పాటు చేయడం జరిగింది. మంగళవారం నడికుడ మండలం చర్లపల్లి గ్రామంలో గ్రామ స్పెషల్ ఆఫీసర్ చైతన్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో నాలుగు పథకాలకు సంబంధించిన లబ్ధిదారుల ఎంపికపై గ్రామసభ ఏర్పాటు చేయడం జరిగింది. ఎంపికలో చాలా వరకు అవకతవకలు ఉన్నాయని నివేదిక తయారు చేయడంలో గ్రామ స్పెషల్ ఆఫీసర్ చేతివాటం ప్రదర్శించాడని గ్రామ ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తూ గ్రామ సభలోనే అన్ని శాఖల అధికారుల సమక్షంలో గ్రామ స్పెషల్ ఆఫీసర్ చైతన్ కుమార్ రెడ్డి పై పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాష్ రెడ్డికి వినతి పత్రం రాసి గ్రామస్తులు అందరూ సంతకాలు చేయడం జరిగింది. శాసనసభ్యులు అందుబాటులో




లేనందున వినతి పత్రం అందజేయలేకపోతున్నామని ఎమ్మెల్యే వచ్చిన వెంటనే వినతి పత్రం అందజేస్తామని గ్రామస్తులు తెలియజేశారు. అదే కాకుండా త్వరలోనే జిల్లా అధికారులకు మండల అధికారులకు కూడా గ్రామ స్పెషల్ ఆఫీసర్ పై ఫిర్యాదు చేయడం జరుగుతుందని తెలియజేశారు.

# మహిళలు మహాశక్తిగా ఎదగాలి

**త్రీ ఎఫ్ ఆర్గనైజేషన్ ప్రతినిధి గౌరీ**

శాయంపేట,జనవరి 21, మేజర్ న్యూస్ సూర్య : మహిళలు ఒక శక్తివంతంగా మహాశక్తిగా ఎదగాలని త్రీ ఎఫ్ ఆర్గనైజేషన్ ప్రతినిధి గౌరీ అన్నారు. మంగళవారం కొత్తగట్టు సింగారం, గంగిరిని గూడెం గ్రామాలలో ప్రజ్వల్ రైతు ఉత్పత్తిదారుల సంఘం ఆధ్వర్యంలో గ్రామస్థాయిలో గత ఆగస్టు నెలలో జెండర్ కమిటీలను ఏర్పాటు చేయడం జరిగినది. ఈ జెండర్ కమిటీల విశ్లేషణ చేయడం కొరకై త్రీ ఎఫ్ ఆర్గనైజేషన్ హైదరాబాద్ ఢిల్లీ ప్రతినిధులు గౌరీ, రాహుల్ సందర్శించి జెండర్ కమిటీ సభ్యులతో ముచ్చటించారు. అనంతరం గౌరీ మాట్లాడుతూ మహిళలు పురుషులతో సమానంగా అన్ని రంగాలలో మహిళ శక్తిగా ఎదగాలని, మహిళలు ఆర్థిక రంగంలో కుటుంబ పోషణలో, వ్యవసాయ రంగంలో కీలక పాత్ర పోషిస్తున్నారని కొనియాడారు. ప్రజ్వల్ రైతు ఉత్పత్తిదారుల సంఘం హెచ్ %డ% ఎం ప్రాజెక్టు అమల్లో భాగంగా మహిళల్లో సాధికారతను పెంపొందించడం కొరకై వివిధ రంగాలలో చైతన్య కార్యక్రమాలు తోపాటు జీవనోపాదులు పెంపొందించడం కొరకై మహిళలను ఒక శక్తివంతులుగా తీర్చిదిద్దడమే కాకుండా మహిళలు వ్యవసాయ రంగంలో వివిధ ఎరువులకు పురుగు మందులకు బదులుగా ప్రత్యమ్నయ మార్గాలను అన్వేషించి బయో కంట్రోల్ ల్యాబ్ లను ఏర్పాటు చేసుకున్నారు. ఈ బయో కంట్రోల్ ల్యాబ్ నుండి తయారుచేసినటువంటి ఎరువులు, ద్రావణాలను తమ క్షేత్రాల్లో వినియోగించుకొని నాణ్యమైన



దిగుబడులు సాధించడమే కాకుండా ఎరువుల ఖర్చులు కూడా తగ్గించుకోవడం ప్రజ్వల్ సాంకేతిక సహకారం ఎంతో గాను ఉపయోగపడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి సంతోష్,జెండర్ కమిటీ సభ్యులు కృష్ణమూర్తి, సౌజన్య, పద్మ, మంజుల, సమ్మక్క, మైన,ప్రజ్వల్ రైతు సంఘం ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ అనుముల శ్రీనివాస్,ప్రాజెక్టు ఎం.ఐ.ఎస్ కో- ఆర్డినేటర్ అక్కల రమేష్, పి యు మేనేజర్ గుడిమళ్ల మానస, చౌదరి, క్షేత్ర సిబ్బంది భానుమతి, పోతు సునీల్ ఎస్.కె గౌస్ దొడ్డపాక రవిచందర్, ప్రశాంత్, తదితరులు పాల్గొన్నారు.

## గ్రామ సభలను ప్రజలు ఉపయోగించుకోవాలి కలెక్టర్



నర్సంపేట, జనవరి 21,మేజర్ న్యూస్ ( సూర్య):రైతు భరోసా, ఇందిరమ్మ ఇళ్లు, రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా లాంటి పథకాల కోసం గ్రామ సభలను రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తుంది.మంగళవారం, నర్సంపేట పట్టణం ,నర్సంపేట ,నల్లబెల్లి మండలం లక్నేపల్లి, రెలకుంట,హర్షణపల్లి లో నిర్వహించిన గ్రామ సభలో పాల్గొన్న జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద, ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ లిస్టులో పేరు రాని వాళ్ళు ఈ గ్రామ సభల ద్వారా తమ పేరు నమోదు చేసుకోవాలని, అర్హత ఉన్న ప్రతి ఒక్కరికి పథకాలు అందించడమే ఈ ప్రభుత్వ లక్ష్యం అని కాబట్టి ప్రతి ఒక్కరి గ్రామ సభను వినియోగించుకోవాలి అన్నారు.ఈ కార్యక్రమం లో కలెక్టర్ తో పాటు అదనపు కలెక్టర్ జి సంధ్యారాణి, ఇందిరమ్మ ఇండ్ల నోడల్ అధికారి జడ్పి సీఈవో రాంరెడ్డి, మండల తహశీల్దార్ రాజేష్, కృష్ణా,మండల ప్రత్యేక అధికారి సీపీఓ గోవిందరాజన్ సంబంధిత అధికారులు, పంచాయితీ సెక్రటరీ లు,వ్యవసాయ శాఖ అధికారులు పాల్గొన్నారు.

# బాధిత కుటుంబాలను పరామర్శించిన డోర్నకల్ ఎమ్మెల్యే





### -డాక్టర్ జాటోతు రామచంద్రునాయక్

దంతాలపల్లి,జనవరి 21 (సూర్య మేజర్ న్యూస్): ప్రభుత్వ విప్, డోర్నకల్ నియోజకవర్గ ఎమ్మెల్యే డాక్టర్ రామచంద్రనాయక్ పలువురి కుటుంబాలను మంగళవారం పరామర్శించారు.కుమ్మరికుంట్ల గ్రామానికి చెందిన ఈనాడు జర్నలిస్ట్ జుజ్జూరు వెంకన్న తల్లి జజ్జూరు ముత్తిలింగమ్మ ఇటీవల అనారోగ్యంతో మృతిచెందగా విషయం తెలుసుకొని వారి ఇంటికి వెళ్లి ఆమె చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు.గోప్య తండాలో విద్యుత్ షాక్ తో మృతి చెందిన భానోత్ అనిల్ కుటుంబ సభ్యులను పరామర్శించారు.అనంతరం దంతాలపల్లి మాజీ సర్పంచ్ నాయిని రఘునందన్ రెడ్డి అనారోగ్యంతో మృతిచెందగా వారి ప్రార్థివదేహానికి పూలమాలవేసి నివాళులర్పించి,కుటుంబ సభ్యులను ఓదార్చి, ప్రగాఢ సానుభూతిని తెలిపారు.వారి వెంట జిల్లా పార్టీ అధ్యక్షుడు జెన్నారెడ్డి భరత్ చందర్ రెడ్డి,మురళీధర్ రెడ్డి, తొర్రూర్ వ్యవసాయ మార్కెట్ వైస్ చైర్మన్,మండల పార్టీ అధ్యక్షుడు గూగులోత్ భట్టు నాయక్,డైరెక్టర్ కొమ్ము వాసు, పిఏసిఎస్ చైర్మన్ సంపెట రాము గౌడ్,జిల్లా నాయకులు గురుపాల్ రెడ్డి,మద్దుల రాంరెడ్డి,కొమ్మినేని సతీష్.కొమ్మునేని రవీందర్,బ్లాక్ అధ్యక్షులు రాజశేఖర్,జిల్లా యూత్ కార్యదర్శి ఆవుల సురేష్,నియోజకవర్గ యూత్ ఉపాధ్యక్షులు హరికృష్ణ,మండల యూత్ అధ్యక్షులు సంపెట సురేష్ గౌడ్,మండల నాయకులు తండా రాములు,మాజీ ఎంపిటిసి నెమ్మది యాకన్న,రమేష్ రెడ్డి,జానీ పాషా,యాకుబ్ పాషా,నవీన్ రెడ్డి, పొన్నోటి బాలాజీ,మోహన్,వెలిశాల శంకర్, కారుపోతుల అనిల్,చిల్లా సహదేవ్,ఓలాద్రి వెంకటరెడ్డి,పోన్నం సోమన్న పాల్గొన్నారు.

# మండలంలో ప్రజా పాలన- గ్రామసభలు





## ప్రభుత్వ సంక్షేమ పథకాలకు అర్హుల జాబితా వెల్లడి...

కేసముద్రం,జనవరి 21, మేజర్ న్యూస్ (సూర్య): తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం జనవరి 26వ తేదీ నుండి ప్రతిష్టాత్మకంగా ప్రారంభించనున్న రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, కొత్త రేషన్ కార్డ్స్, ఇందిరమ్మ ఇండ్లు తదితర పథకాలకు అర్హులైన వారి జాబితా వెల్లడించేందుకు మంగళవారం కేసముద్రం మండలంలోని తాళ్లపూస పల్లి గ్రామంలో గ్రామ స్పెషల్ ఆఫీసర్ కోట కనకయ్య అధ్యక్షతన నిర్వహించిన గ్రామ సభకు మండల తహసీల్దార్ దామోదర్ ముఖ్య అతిథిగా హాజరుకాగా, కేసముద్రం విలేజ్ లో ఎంపీడీవో క్రాంతి, ధన్నసరి, సబ్ స్టేషన్ తండాలలో మండల వ్యవసాయ అధికారి బి.వెంకన్న, కేసముద్రం స్టేషన్ లో ఎంపీఓ హరిప్రసాద్, ధర్మారం తండాలో ఏఈ అనూష,అమీనా పురం,సప్పిడి గుట్ట తండాలలో స్పెషల్ ఆఫీసర్ బి.రాజు, భూక్యారాం తండాలో నిర్వహించిన గ్రామ సభకు ఏఈ ఎన్ రాజేందర్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆయా గ్రామసభలలో పాల్గొన్న మండల తహసీల్దార్ దామోదర్, ఎంపీడీవో క్రాంతి, ఎంపీఓ హరిప్రసాద్, మండల వ్యవసాయ అధికారి బి.వెంకన్న,ధన్నసరి,ధర్మారం తండా గ్రామ సభలలో పాల్గొన్న డీఆర్డీఓ మాట్లాడుతూ...తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రారంభించనున్న రైతు భరోసా,ఇందిరమ్మ ఆత్మీయ భరోసా,కొత్త రేషన్ కార్డ్స్,ఇందిరమ్మ ఇండ్లు పథకాల అర్హులైన లబ్ధిదారుల ఎంపిక అనేది నిరంతర ప్రక్రియ అని,ఈ జాబితాలో పేర్లు రానివారు బాధపడాల్సిన అవసరం లేదని,ఎలాంటి అపోహలకు తావు లేకుండా లబ్ధిదారుల ఎంపిక జరుగుతుందని, ప్రభుత్వ నిబంధనల ప్రకారం అర్హులైన ప్రతి ఒక్కరికి పథకాలు అందుతాయని తెలిపారు. కాగా ఆయా పథకాలకు అర్హులైన లబ్ధిదారుల జాబితాను సంబంధిత అధికారులు గ్రామ సభలలో వెల్లడించారు. కాగా కేసముద్రం విలేజ్, కేసముద్రం స్టేషన్,ధన్నసరి గ్రామాలలో నిర్వహించిన గ్రామసభలలో పథకాలకు అర్హులను కాకుండా అనర్హులను ఎంపిక చేశారని ఆరోపిస్తూ పలువురు నిరసన వ్యక్తం చేశారు.అర్హులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమాలలో ఆయా గ్రామ పంచాయతీల కార్యదర్శులు నాగజ్యోతి, రాజు, దిల్షద్, కృష్ణమూర్తి, సిహెచ్ అశోక్ కుమార్,బి. స్వరూప,సీహెచ్ అశోక్ కుమార్,బి.వినయ్ కుమార్, శ్రీనుతో పాటు ఆయా గ్రామాల ప్రజలు పాల్గొన్నారు.

# వర్ద్ మహిళ సాధికారత సభలో పాల్గొన్న ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు



వరంగల్ ప్రతినిధి జనవరి21 మేజర్ న్యూస్ (సూర్య)

గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధి బొల్లికుంట క్రాస్ లోని మహాలక్ష్మి గార్డెన్స్ నందు లయన్స్ క్లబ్ వారి ఆధ్వర్యంలో మహిళా సాధికారత పై మహిళలతో అవగాహన నిర్వహించారు. వర్ద్ మహిళ మహాసభ 21వ వార్షికోత్సవం సందర్భంగా సభకు ముఖ్య అతిథిగా విచ్చేసిన ఎమ్మెల్యే నాగరాజు కు పుష్పగుచ్ఛం అందజేసి స్వాగతం పలికారు.అనంతరం పిల్లలు చేసే డాన్స్ ను తిలకించి వారికి అభినందనలు తెలియజేశారు.అనంతరం తల్లిదండ్రులు లేని విద్యార్థి విద్యార్థినీలకు నేడు పుట్టినరోజు గా భావించి వారి చేత కేక్ కట్ చేశారు. అదేవిధంగా లయన్స్ క్లబ్ సభ్యులు డాక్టర్ ఆర్యన్ చంద్రశేఖర్ తో కలిసి మహిళలకు పిల్లలకు ఆహార ప్యాకెట్లను పంపిణీ చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో డాక్టర్ వీణ, డాక్టర్ రాజేశ్వరి,మేరీ మాత,సునీల్,మహిళలు, పిల్లలు తదితరులు పాల్గొన్నారు.

## సాటి ఫోటోగ్రాఫర్ అనారోగ్యంతో మృతి చెందగా అతని కుటుంబాన్ని పరామర్శించి, 1,70,000 రూ. చెక్ ను అందజేసిన ఫోటోగ్రాఫర్ అసోసియేషన్



కాజిపేట, జనవరి 21 మేజర్ న్యూస్ (సూర్య) ఉమ్మడి వరంగల్ జిల్లా ఫోటో మరియు వీడియో గ్రాఫర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో కాజీపేట మండలంలోని అయోధ్య పురం గ్రామానికి చెందిన ఫోటోగ్రాఫర్ జెరిపోతుల రంజిత్ గత కొంతకాలంగా కిడ్నీ సంబంధిత వ్యాధితో బాధపడుతూ కొన్ని నెలల క్రితం మృతి చెందడం జరిగింది. విషయం తెలుసుకున్న ఉమ్మడి వరంగల్ జిల్లా ఫోటో అండ్ వీడియో గ్రాఫర్స్ అసోసియేషన్ సభ్యులు అతడు రాష్ట్ర కుటుంబ భరోసా లో చేరినందున అసోసియేషన్ ఆధ్వర్యంలో కాజీపేట డివిజన్ అధ్యక్షులు టి జగదీశ్వర్ మరియు వరంగల్ ఉమ్మడి జిల్లా అసోసియేషన్ ప్రతినిధులు అయోధ్య పురం లోని వారి ఇంటికి వెళ్లి, వారి కుటుంబ సభ్యులను పరామర్శించి, వారికి 1లక్ష 70 వేల రూపాయల చెక్కును అందజేయడం జరిగింది.

## మిర్చి కొనుగోళ్లకు సహకరించాలి

### మార్కెట్ చైర్మన్ గంట సంజీవరెడ్డి



కేసముద్రం,జనవరి 21, మేజర్ న్యూస్ (సూర్య): కేసముద్రం వ్యవసాయ మార్కెట్ లో మిర్చి కొనుగోళ్లకు సహకరించా లని వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గంట సంజీవరెడ్డి రైతు సంఘం నాయకులు,వ్యాపారస్తులను కోరారు.కేసముద్రం మార్కెట్ నందు మిర్చి కొనుగోళ్లు ప్రారంభించు టకు తీసుకోవలసిన చర్యల గురించి చర్చించుటకు గాను మార్కెట్ చైర్మన్ గంట సంజీవరెడ్డి అధ్యక్షతన మంగళవారం రైతు సంఘాల ప్రతినిధులు, వ్యాపారస్తులతో సమావేశం నిర్వహించారు. కాగా సమావేశమునకు రైతు సంఘం ప్రతినిధులు, వ్యాపారస్తులు అందరూ హాజరుకానందున మరల శనివారం సమావేశం నిర్వహించనున్నట్లు మార్కెట్ చైర్మన్ గంట సంజీవరెడ్డి తెలిపారు.ఈ సమావేశంలో రైతు సంఘ ప్రతినిధి బొబ్బల యాకూబ్ రెడ్డి,మార్కెట్ ప్రత్యేక శ్రేణి కార్యదర్శి అమరలింగేశ్వరరావు, మార్కెట్ డైరెక్టర్ చిదురాల వసంతరావు,వ్యాపారస్తులు తోకల శ్రీనివాసరెడ్డి, శ్రీరామ్ కిరణ్,ఆగే నాగరాజు,సమ్మయ్య, సిబ్బంది పాల్గొన్నారు.

## కార్మికులకు డబ్బులు రాక ఇబ్బందులు పడుతున్న వైనం

### కార్మికుల ఖాతాలో వెంటనే డబ్బులు వేయాలి

### ఏఐసీటియు జిల్లా అధ్యక్షులు కంచ వెంకన్న




కేసముద్రం,జనవరి 21, మేజర్ న్యూస్ (సూర్య): కేసముద్రం మండలం వ్యవసాయ వ్యవసాయ మార్కెట్ యార్డ్ లో ఏఐసిటియు ముఖ్య నాయకుల సమావేశం బొల్లోజు రామ్మోహన చారి అధ్యక్షతన మంగళవారం జరిగింది.ఈ సందర్భంగా ఏఐసిటియు జిల్లా అధ్యక్షులు కంచ వెంకన్న మాట్లాడుతూ ..భవన, ఇతర నిర్మాణ కార్మికులు మ్యారేజ్,డెలివరీ,డెత్ క్లైములు అప్లై చేసుకొని 8 నెలల కాలం గడుస్తున్నా ఇంతవరకు డబ్బులు రాకపోవడం మూలంగా వారు ఆర్థికంగా తీవ్ర ఇబ్బందులు పడు తున్నారని,సంక్షేమ బోర్డు నుండి కార్మికుల ఖాతాలో డబ్బులు జమ చేయకుండా కాలయాపన చేయడం సరి కాదని అన్నారు.కార్మిక శాఖ బాధ్యతలు ముఖ్యమంత్రి వద్ద ఉన్నందున దీనిని పరిశీలించాలని ఆయన రాష్ట్ర ముఖ్యమంత్రి ని కోరారు.లేనియెడల కార్మికుల పక్షాన ఆందోళన చేపడతామని కంచ వెంకన్న తెలిపారు. ఈ కార్యక్రమంలో ధారావతు రమేష్,వేల్పుల వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# జాతీయస్థాయి టీ టెన్ క్రికెట్ పోటీల్లో తృతీయ బహుమతిని గెలుచుకున్న తాళ్ల పద్మావతి ఒలంపియాడ్ పాఠశాల విద్యార్థులు




కాజీపేట జనవరి 21 మేజర్ న్యూస్ (సూర్య) హనుమకొండ జిల్లా కాజీపేట మండలంలోని సోమిడి గ్రామ శివారులో గల తాళ్ల పద్మావతి ఒలంపియాడ్ పాఠశాల విద్యార్థులు ఉత్తర ప్రదేశ్ రాష్ట్రం లక్నోలో జరిగిన జాతీయ స్థాయి టి 10 క్రికెట్ టోర్నమెంట్ లో తెలంగాణ రాష్ట్రం నుండి ప్రాతినిక్యం వహించి టి10 క్రికెట్ మ్యాచ్ లో పాల్గొని తృతీయ బహుమతిని గెలుపొందడం జరిగింది. ఈ సందర్భంగా తాళ్ల పద్మావతి ఇన్స్టిట్యూట్స్ ఆఫ్ ఇంజనీరింగ్ మరియు ఒలంపియాడ్ స్కూల్స్ సంస్థల చైర్మన్ తాళ్ల మల్లేశం మాట్లాడుతూ కాజీపేట ప్రాంతంలోని తాళ్ల పద్మావతి ఒలంపియాడ్ పాఠశాలలో చదువుతున్నటువంటి అయాన్ నాయక్, శివసాయి రెడ్డి అనే విద్యార్థులు క్రికెట్ పోటీలలో వారి ప్రతిభను కనబరిచి తృతీయ స్థాయిలో నిలిచి టి10 క్రికెట్ మ్యాచ్ లో తెలంగాణ రాష్ట్రానికి ప్రతినిత్యం వహించినందుకు వారిని అభినందించి, మిగిలిన విద్యార్థులు కూడా వీరిని చూసి అన్ని రకాల క్రీడలలోను, పాఠ్యేతర కార్యక్రమాల్లోనూ పాల్గొని విజయాలు సాధించాలని, మిగిలిన విద్యార్థులకు ప్రోత్సహించేందుకు పాఠశాలల్లోని అన్ని రకాల సౌకర్యాలు ఉన్నాయని, ఇది విద్యార్థుల సర్వతోముఖాభివృద్ధికి దోహదపడుతుందని పునరుద్ఘాటించారు. ఈ సందర్భంగా ఉత్తమ ప్రతిభ



కనబరిచిన విద్యార్థులను తాళ్ల పద్మావతి విద్యాసంస్థల డైరెక్టర్ డాక్టర్ తాళ్ల వంశీ, చైతన్య, కో- ఆర్డరేటర్ ఆఫజలున్నిసా, పాఠశాల పి.ఇ. టి లు వికాస్, రమ్య, మహీందర్ రెడ్డి, భాగ్యలక్ష్మి, సిబ్బంది, విద్యార్థులు అయాన్ నాయక్ శివ సాయి రెడ్డి లను అభినందించారు.

# ఫిక్స్ డ్ వేతనం 18 వేలు ఇవ్వాలి




హనుమకొండ ప్రతినిధి, జనవరి 21, మేజర్ న్యూస్ సూర్య,ఫిబ్రవరిలో జరిగే అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల్లో ఆశాలకు రాష్ట్ర ప్రభుత్వం 18 వేల రూపాయల ఫిక్స్ వేతనం నిర్ణయించాలని ఈఎస్ఐ,పిఎఫ్ సౌకర్యం కల్పించాలని సిఐటియు రాష్ట్ర కార్యదర్శి రాగుల రమేష్ డిమాండ్ చేశారు, మంగళవారం తెలంగాణ ఆశా వర్కర్స్ యూనియన్ సిఐటియు హనుమకొండ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో హనుమకొండ భీమారం నుండి హనుమకొండ కలెక్టరేట్ వరకు పది కిలోమీటర్ల పాదయాత్రను నిర్వహించారు పాదయాత్రను సిఐటియు రాష్ట్ర కార్యదర్శి రాగుల రమేష్ జెండా ఊపి ప్రారంభించారు ఈ పాదయాత్ర భీమారం కాకతీయ యూనివర్సిటీ నయీమ్ నగర్ పబ్లిక్ గార్డెన్ అంబేద్కర్ సెంటర్ నక్కల గుట్ట అదాలత్ మీదుగా హనుమకొండ కలెక్టరేట్ వరకు చేరుకొని గంటపాటు కలెక్టరేట్ ఎదుట ధర్నా చేశారు. లోపటికి వెళ్లడానికి ప్రయత్నం చేసిన ఆశాలను పోలీసులు అడ్డుకున్నారు ధర్నాలో ఆశాలకు ఫిక్స్ వేతనం 18000 ఇవ్వాలని ఈఎస్ఐ పిఎఫ్ సౌకర్యం కల్పించాలని సిఐటియు జిందాబాద్ ప్రభుత్వ మొండి వైఖరి నశించాలి అంటూ పెద్ద ఎత్తున నినాదాలు చేశారుఈ సందర్భంగా రాగుల రమేష్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి సంవత్సరం గడిచిన మేనిఫెస్టోలో చెప్పిన విధంగా వారికి ఫిక్స్ వేతనం 18 వేలు ఇస్తామని దానిని అమలు చేయకపోవడం సరైనది కాదని అన్నారు .ఫిక్స్ వేతనం కోసం 2024 ఫిబ్రవరి 9న జులై 30న డిసెంబర్ 10న ఆరోగ్యశాఖ కమిషనర్ ఆఫీస్ ముందు పెద్ద ఎత్తున ఆందోళనలు చేస్తే ఐఏఎస్ లతో కమిటీ ఏర్పాటు చేసి సమస్యలను పరిష్కరిస్తామని చెప్పి సంవత్సరమైనా కాలయాపన చేస్తున్నారు తప్ప ఏ ఒక్క సమస్యను పరిష్కరించలేదని ఆయన మండిపడ్డారు వచ్చే బడ్జెట్ సమావేశాల్లోనైనా 18 వేల రూపాయల ఫిక్స్ వేతనం నిర్ణయించి అసెంబ్లీలో తీర్మానం చేయాలని లేకపోతే అసెంబ్లీ ముట్టడి కార్యక్రమాన్ని చేపడతామని ఆయన హెచ్చరించారు .కార్యక్రమంలో సిఐటియు జిల్లా ఆఫీస్ బేరర్స్ బొట్లచక్రపాణి ,మెట్టు రవి, ఆశా యూనియన్, సిఐటియు నాయకులు కే పద్మ, యాకూబీ, రజిత, సూర్యకళ, సంధ్య, శోభ పద్మ ,పుతిలీ సిహెచ్ శ్రీవాణి ,రమ, లీల, సుకన్య, శ్రీలత లతో పాటు వందలాదిమంది ఆశాలు పాల్గొన్నారు

## హసన్ పర్తి 66వ డివిజన్ ప్రజా పాలన గ్రామసభ



హసన్పర్తి, జనవరి 21, మేజర్ న్యూస్ (సూర్య).హసన్పర్తి 66వ డివిజన్ ప్రజాపాలన గ్రామసభ లో మంగళవారం ముఖ్య అతిథిగా బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు 66వ డివిజన్ కార్పొరేటర్ గురుమూర్తి శివకుమార్ పాల్గొని గ్రామ ప్రజలు ప్రతి ఒక్కరు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఇందిరమ్మ ఆత్మీయ భరోసా,రైతు భరోసా, కొత్త రేషన్ కార్డ్, ఇందిరమ్మ ఇండ్లు వీటికోసం ప్రజలు దరఖాస్తు చేసుకోవాలని వారు ఈ సమావేశంలో తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ మారుపెల్లి రామచంద్రారెడ్డి, హసన్పర్తి మండల అధ్యక్షులు మారం తిరుపతి, డివిజన్ ప్రధాన కార్యదర్శి మట్టెడ సుమన్, డివిజన్ కార్యదర్శి దాట్ల సునీల్, బీజేవైఎం డివిజన్ అధ్యక్షులు కుంభకర్ సాయి, నాయకులు దాది మధుసూదన్, కాంగ్రెస్ నాయకులు,మున్సిపల్ సిబ్బంది, మండల్ ఆఫీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదాల నివారణ పై విద్యార్థులకు అవగాహన




పర్వతగిరి (జనవరి 21 )సూర్యా న్యూస్ జిల్లా కలెక్టర్ మరియు జిల్లా విద్యాశాఖ ఆదేశానుసారం అన్ని యాజమాన్యాల పాఠశాలల్లో చదివే సమస్త విద్యార్థిని,విద్యార్థులకు నిత్యం ప్రతిరోజు రోడ్లపై జరిగే యాక్సిడెంట్స్ గల కారణాలను వివరించే కరపత్రికలను విద్యార్థులకు పాఠశాల ప్రధానోపాధ్యాయులు పాక రమేష్ బాబు ఆధ్వర్యంలో మండల విద్యాశాఖ అధికారి జి లింగారెడ్డి గారి చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ కరపత్రాలను విద్యార్థులు వారి తల్లిదండ్రులకు , సోదర సోదరీమణులు, బంధువులకు చదివి రోడ్డు ప్రమాదాలకు ముఖ్య కారణాలైన డ్రంక్ అండ్ డ్రైవ్, ఓవర్ లోడ్ తో ప్రయాణించడం , అతివేగంగా వాహనాలు నడపడం, రాంగ్ రూట్లో ప్రయాణించడం, రోడ్డు భద్రత నియమాలను పాటించకపోవడం వంటి విషయాలపై అవగాహన కలిగిస్తారు. ఈ కార్యక్రమం వల్ల విద్యార్థుల్లో రోడ్డు భద్రతా విషయాలకు అవగాహన కలిగి రోడ్డు ప్రమాదాలను నివారించగలుగుతామని మండల విద్యాశాఖ అధికారి లింగారెడ్డి గారు ఉపదేశించారు. ఇదే అంశం మీద విద్యార్థిని విద్యార్థులకు క్విజ్ పోటీలు నిర్వహించారు. పాఠశాల స్థాయిలో ప్రథమ స్థానం పొందిన విద్యార్థులకు రేపు అనగా 22-01-25 నాడు జడ్పీహెచ్ఎస్ పర్వతగిరి పాఠశాలలో మండల స్థాయి పోటీలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు.

# ఇందిరమ్మ ఇండ్లు,రేషన్ కార్డులు నిరంతర ప్రక్రియ





### పథకాల కోసం అర్హులు దరఖాస్తు చేసుకునేలా ప్రజలందరికి అవగాహన కల్పించాలి

### నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి

నర్సంపేట, జనవరి 21, మేజర్ న్యూస్ (సూర్య):కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం రైతు భరోసా,ఇందిరమ్మ ఆత్మీయ భరోసా,కొత్త ఆహార భద్రత కార్డులు (రేషన్ కార్డులు), ఇందిరమ్మ ఇళ్ళు లాంటి 4 పథకాలు అమలులో భాగంగా లబ్ధిదారుల ఎంపిక కోసం ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న సర్వేలో భాగంగా నేడు దుగ్గొండి మండలం చాపలబండ గ్రామ సభ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొని అప్లికేషన్లు స్వీకరించిన నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి.ఈ సందర్భంగా ఎంఎల్ఏ మాట్లాడుతూ ఇందిరమ్మ కమిటీ సభ్యులు,కాంగ్రెస్ కార్యకర్తలు అధికారులతో కలిసి నేటి నుంచి మొదలయ్యే గ్రామ సభలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.ఈనెల 26 నుంచి రాష్ట్ర ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్లు,ఇందిరమ్మ ఆత్మీయ భరోస,రైతు భరోస,నూతన రేషన్ కార్డుల పంపిణీ చేస్తుంది అన్నారు.

అధికారుల వద్ద ఉన్న జాబితాలో పేరు లేని వారు అర్హులైన లబ్ధదారులు దరఖాస్తు చేసుకునే విధంగా అవగాహన కల్పించాలని సూచించారు.పథకాల కోసం దరఖాస్తు ప్రక్రియ నిరంతరం కొనసాగుతుందని వెల్లడిం చారు.ప్రజాధనం దుర్వినియోగం కాకుండా సాగుభూములకే రైతు భరోసా ఇవ్వడం, ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంలో భాగంగా మొదటి విడతలో అత్యంత నిరుపేదలకు ప్రాధాన్యతను ఇవ్వడం,భూమి లేకుండా ఉపాధి హామీ పనిచేసుకునే నిరుపేదలకు ఆర్థిక భరోసా ఇవ్వడం,గత పదేళ్లుగా రేషన్ కార్డుల కోసం ఎదురు చూస్తున్న లబ్ధిదారులకు నూతన రేషన్ కార్డులు ఇవ్వడం లాంటి పథకాలు ప్రవేశ పెడుతున్న ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికి దక్కుతుందని అన్నారు.గత ప్రభుత్వం పదేళ్లు అధికారంలో ఉన్న బిఆర్ఎస్ ప్రభుత్వం ఒక్క రేషన్ కార్డు ఇవ్వలేదని విమర్శించారు.పేదలకు సంక్షేమం మాకు ముఖ్యం దానికి అనుగుణంగా కాంగ్రెస్ ప్రభుత్వం పనిచేస్తుంది అన్నారు ఎంఎల్ఏ దొంతి మాధవరెడ్డి.ఈ కార్యక్రమంలో అధికారులు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## అమృతమ్మ కుటుంబానికి పలువురి కాంగ్రెస్ నాయకుల పరామర్శలు



పర్వతగిరి (జనవరి 21) సూర్యా న్యూస్ పర్వతగిరి మండలం ఏనుగల్లు గ్రామంలో వరంగల్ జిల్లా కిసాన్ సెల్ అధ్యక్షుడు బొంపల్లి దేవేందర్ రావు అత్త గుండ్రపు అమృతమ్మ అనారోగ్యంతో సోమవారం మృతి చెందారు. వారి కుటుంబానికి పలువురు కాంగ్రెస్ నాయకులు పరామర్శించి ప్రగాఢ సానుభూతిని తెలిపారు తెలంగాణ రాష్ట్ర కోఆపరేట్ అపెక్స్ బ్యాంకు చైర్మన్ మార్నేని రవీందర్ రావు పరామర్శించి బొంపల్లి దేవేందర్ రావు ను అడిగి మృతికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు.

అదేవిధంగా కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణ పరామర్శించారు మృతురాలు అమృతమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.ఈ కార్యక్రమంలో పలువురు ప్రజా ప్రతినిధులు స్థానిక నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందుతాయి









### జాబితాలో పేరు లేనంత మాత్రాన ఆందోళన చెందవద్దు

### గ్రామ సభలలో గొడవలు చేయడంతో సమస్యలు పరిష్కారం కావు.

### జాబితాలో పేరు లేనియెడల గ్రామ సభలోనే దరఖాస్తు చేసుకోవచ్చు.

### పరకాల మండల స్పెషల్ ఆఫీసర్ డాక్టర్ వెంకటనారాయణ.. ఎంపీడీవో పెద్ది ఆంజనేయులు..

పరకాల రూరల్ జనవరి 21 మేజర్ న్యూస్: తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికి అందుతాయని ఎవరు ఆందోళన చెందవద్దని గ్రామ సభలలో గ్రామాల ప్రజలు గొడవలు చేయడం వలన ఎలాంటి ఫలితం ఉండదని జాబితాలో పేరు లేనియెడలో గ్రామసభలోనే మళ్లీ దరఖాస్తు చేసుకోవచ్చని పరకాల మండల స్పెషల్ ఆఫీసర్ డాక్టర్ వెంకట నారాయణ మండల పరిషత్ అభివృద్ధి అధికారి పెద్ది ఆంజనేయులు అన్నారు. మంగళవారం పరకాల మండలం అలియాబాద్. మలక పేట. హైబోత్ పల్లి. లక్ష్మీపురం .గ్రామాలలో గ్రామ స్పెషల్ ఆఫీసర్ల ఆధ్వర్యంలో నాలుగు ప్రభుత్వ సంక్షేమ పథకాలు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా. ఇందిరమ్మ రైతు భరోసా .నూతన ఆహార భద్రత కార్డు. ఇందిరమ్మ ఇల్లు. ఎంపికపై గ్రామ సభలు ఏర్పాటు చేయడం జరిగింది. కొన్ని గ్రామాలలో లబ్ధిదారుల ఎంపికలలో అసలైన లబ్ధిదారుల పేర్లు రాలేదు అని గ్రామసభలలో చిన్న చిన్న గొడవలు జరగడం జరిగింది అధికారులు స్పందించి పేర్లు రాని ఎడలో వెంటనే గ్రామ సభలోనే దరఖాస్తు చేసుకోవచ్చని ప్రత్యేక కౌంటర్లు ఏర్పాటు చేయడం జరిగిందని గ్రామస్తులు ఎవరూ ఆందోళన చెందవద్దని అధికారులు గ్రామ ప్రజలను సర్ది చెప్పారు. మొదటిరోజు గ్రామ సభలలో ఇందిరమ్మ ఇండ్ల కొరకు నూతన దరఖాస్తులు మలక పేట గ్రామంలో 17 మంది హై బోత్ పల్లి గ్రామంలో 28 మంది అలియాబాద్ గ్రామంలో 22 మంది లక్ష్మీపురం గ్రామంలో 14 మంది మరియు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా నూతన దరఖాస్తు చేసుకున్నవారు మలక పేట గ్రామంలో 23 హై బోత్ పల్లి గ్రామంలో 28 అలియాబాద్ లో 22 మంది లక్ష్మీపూర్ లో 14 మంది నూతన దరఖాస్తులు చేసుకోవడం జరిగింది ఆహార భద్రత కార్డుల కొరకు మలకపేటలో 66 హై బోత్ పల్లిలో 28 అలియాబాద్ లో 14 లక్ష్మీపురంలో 20 మంది నూతనంగా దరఖాస్తులు అందజేయడం అందజేసినట్లు మండల పరిషత్ అభివృద్ధి అధికారి పెద్ది ఆంజనేయులు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామాల ఇందిరమ్మ కమిటీ సభ్యులు మండల తహసిల్దార్ ఏవి భాస్కర్. మండల వ్యవసాయ శాఖ అధికారి శ్రీనివాస్. మండల విద్యాశాఖ అధికారి రమాదేవి. ఏపీవో ఇందిర .పంచాయతీరాజ్ ఏఈ శ్రీలత .గ్రామాల స్పెషల్ ఆఫీసర్లు గ్రామాల పంచాయతీ కార్యదర్శులు పలు శాఖల అధికారులు రెవిన్యూ అధికారులు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# జాబితాలో పేర్లు లేని వారు ఆందోళన చెందొద్దు






### గ్రామ సభలోనే దరఖాస్తు చేసుకోవచ్చు

### అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు ప్రభుత్వం అందజేస్తుంది

### మండల స్పెషల్ ఆఫీసర్ నవీన్ కుమార్

### తహసిల్దార్ నాగరాజు




పరకాల రూరల్ జనవరి 21 మేజర్ న్యూస్: తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఇందిరమ్మ రైతు భరోసా. ఇందిరమ్మ ఆత్మీయ భరోసా. ఆహార భద్రత కార్డు ఇందిరమ్మ ఇల్లు. నాలుగు సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వం అందజేస్తుందని ఎవరు ఆందోళన చెందవద్దని నడికుడ మండల స్పెషల్ ఆఫీసర్ నవీన్ కుమార్ .నడి కూడ తహసిల్దార్ నాగరాజు అన్నారు. మంగళవారం నడికుడ మండలం చర్లపల్లి. చౌటుపర్తి .కంటత్మకూర్.గ్రామాలలో మొదటిరోజు సంక్షేమ పథకాల లబ్ధిదారుల ఎంపికపై గ్రామసభలు గ్రామ స్పెషల్ ఆఫీసర్ల ఆధ్వర్యంలో ఏర్పాటు చేయడం జరిగింది. లబ్ధిదారుల జాబితాలో పేర్లు రానివారు గ్రామసభలోనే మళ్లీ దరఖాస్తు చేసుకోవచ్చని ఎవరు ఆందోళన చెందవద్దని రాష్ట్ర ప్రభుత్వం అర్హులైన ప్రతి లబ్ధిదారునికి సంక్షేమ పథకాలు అందజేస్తుందని తెలియజేశారు. ఈ కార్యక్రమాలలో ఇందిరమ్మ కమిటీ సభ్యులు గ్రామ స్పెషల్ ఆఫీసర్లు మరియు మండల పంచాయతీ అధికారి చైతన్ కుమార్ రెడ్డి. మండల వ్యవసాయ శాఖ అధికారి జై సింగ్. ఏపీఓ విద్యావతి. మరియు పంచాయతీ కార్యదర్శులు పలు శాఖల అధికారులు చర్లపల్లి గ్రామ మాజీ సర్పంచ్ చాడ తిరుపతిరెడ్డి. నందికొండ గణపతి రెడ్డి. మాజీ ఎంపీటీసీ కోదండరామిరెడ్డి. గ్రామ కమిటీ అధ్యక్షులు రవీందర్ రెడ్డి. కార్యదర్శి బిక్షపతి. గ్రామాల ప్రజల తదితరులు పాల్గొన్నారు

# ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో అకస్మిక తనిఖీ

### జిల్లా వైద్య అధికారి డాక్టర్ బి సాంబశివరావు



వరంగల్ ప్రతినిధి జనవరి21 మేజర్ న్యూస్ (సూర్య) జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ బి సాంబశివరావు వరంగల్ బస్తీ దావకాన గిరి ప్రసాద్ నగర్,పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం రంగసాయిపేట,ఏరియా హాస్పిటల్ వర్ధన్నపేటలో పర్యటించి వైద్య సిబ్బంది ప్రజలకు అందించవలసిన సేవల గురించి, సమయపాలన గురించి వివరించారు.సాధారణంగా చలికాలంలో చిన్నపిల్లలు, వృద్ధులు అనారోగ్య సమస్యలు ముక్కు కారడము,అస్తమ,శ్వాస కోస వ్యాధులు,హార్ట్ ఎటాక్స్ ,చర్మ సంబంధిత వ్యాధులు మొదలగునవి ఎక్కువగా వచ్చే అవకాశము ఉంటుంది కాబట్టి ప్రజలు తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.చిన్న పిల్లలకు, వృద్ధులకు షెటర్స్, గ్లౌజెస్ ,దుప్పట్లు నిండుగా కప్పుకొని చలికి గురి కాకుండా ఉండాలని కోరారు.ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాలను చేరుకోవాలని మాతా శిశు సంరక్షణ, ప్రభుత్వ హాస్పిటల్ లో డెలివరీలు, వ్యాధి నిరోధక టీకాలు, అందించాలని తెలిపారు. సంక్రమిత వ్యాధులు, అసంక్రమిత వ్యాధులు నిర్ధారణ పరీక్షలు చేయించాలి. ప్రజలు వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది సూచనలు పాటిస్తూ ఆరోగ్యంగా ఉండడానికి ప్రయత్నం చేయాలని తెలిపారు.ఏమైనా ఆరోగ్య సమస్యలు వచ్చినట్లయితే వెంటనే సిబ్బంది ద్వారా తగు చికిత్సలు తీసుకోవాలని అన్నారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ రామ్మూర్తి సూపర్డెంట్ వర్ధన్నపేట ,డిప్యూటీ డిఎంహెచ్వో డాక్టర్ మోహన్ సింగ్,ఏరియా హాస్పిటల్ వైద్యాధికారులు,ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్యాధికారులు,డెమో అనిల్ కుమార్, ఏరియా హాస్పిటల్, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల సిబ్బంది పాల్గొన్నారు.

# ఘనంగా సుధాకర్ జన్మదిన వేడుకలు



వరంగల్ ,జనవరి 21, గ్రేటర్ వరంగల్ నగర పరిధిలోని వర్ధన్నపేట నియోజకవర్గం 14 డివిజన్ ఏనుమాముల వ్యవసాయ మార్కెట్ పరిధిలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కోగిల సుధాకర్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మాజీ సోషల్ మీడియా రాష్ట్ర కోఆర్డినేటర్ అడుప మహేష్ విచ్చేసి కేక్ కట్ చేసి శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేకులు కాకుండా అనాథ ఆశ్రమంలో పిల్లలకు వృద్ధులకు చేయూతనివ్వాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు సౌరం అభిలాష్. ఎన్టీఆర్ నగర్ కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు ఈర్ల రాజేందర్. సౌరం ప్రభాకర్. సౌరం రాజు. దామెర జాన్సన్. తదితరులు పాల్గొన్నారు

# పేదలను ఆర్థికంగా అభివృద్ధి చేయడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యం





### వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు

### ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో సిఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

వర్ధన్నపేట,21జనవరి(మేజర్ న్యూస్ సూర్య):పేదలను ఆర్థికంగా అభివృద్ధి చేయడమే కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ లక్ష్యమని వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు అన్నారు.మంగళవారం వర్ధన్నపేట టౌన్, మండల పరిధిలోని పలు గ్రామాలలో అనారోగ్యానికి గురై ఆసుపత్రిలో చికిత్స పొందిన వారికి వైద్య ఖర్చుల నిమిత్తం సిఎంఆర్ఎఫ్ కు దరఖాస్తు చేసుకోగా మంజూరైన 41 మంది లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా సుమారు 14లక్షల 90వేల రూపాయల విలువ గల చెక్కులను వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు పంపిణీ చేశారు.అనంతరం ఎమ్మెల్యే నాగరాజు మాట్లాడుతూ సిఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వం గత ఎన్నికల్లో రైతులకు ఇచ్చిన మాట ప్రకారం 2 లక్షల వరకు ఉన్న రుణమాఫీ చేసిన ఘనత ప్రజా ప్రభుత్వానికే దక్కిందన్నారు.ఈనెల 26 నుంచి రాష్ట్ర ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్లు,ఇందిరమ్మ ఆత్మీయ భరోస,రైతు భరోస,నూతన రేషన్ కార్డుల పంపిణీ వంటి పథకాల లబ్ధిదారుల ఎంపిక కోసం అధికారులు సర్వే నిర్వహిస్తున్నారని తెలిపారు.ఈ క్రమంలో అధికారుల వద్ద ఉన్న జాబితాలో పేరు లేని పథకాలకు అర్హులైన లబ్ధిదారులను దరఖాస్తు చేసుకునే విధంగా అవగాహన కల్పించాలని సూచించారు.పథకాల కోసం దరఖాస్తు ప్రక్రియ నిరంతరం కొనసాగుతుందని వెల్లడించారు. మంగళవారం నుంచి ఈ నెల 25 వరకు గ్రామ సభలు నిర్వహిస్తున్న తరుణంలో సభలలో సైతం దరఖాస్తు చేసుకోవచ్చని లబ్ధిదారులకు సూచించారు.దీనిపై అర్హులు ఏలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని అన్నారు.ప్రజాధనం దుర్వినియోగం కాకుండా సాగుభూములకే రైతు భరోసా ఇవ్వడం,ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంలో భాగంగా మొదటి విడతలో అత్యంత నిరుపేదలకు ప్రాధాన్యతను ఇవ్వడం,భూమి లేకుండా ఉపాధి హామీ పనిచేసుకునే నిరుపేదలకు ఆర్థిక భరోసా ఇవ్వడం,గత పదేళ్లుగా రేషన్ కార్డుల కోసం ఎదురు చూస్తున్న లబ్ధిదారులకు నూతన రేషన్ కార్డులు ఇవ్వడం లాంటి పథకాలు ప్రవేశ పెడుతున్న ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికి దక్కుతుందని కొనియాడారు. గత ప్రభుత్వం పదేళ్లు అధికారంలో ఉన్న టిఆర్ఎస్ ప్రభుత్వం ఒక్క రేషన్ కార్డు ఇవ్వలేదని విమర్శించారు.పేదలకు సంక్షేమం కోసం అమలు చేస్తున్న పథకాలకు రాజకీయాలకతీతంగా మద్దతు పలకాలని కోరారు.ఈ కార్యక్రమంలో వర్ధన్నపేట మున్సిపల్ కౌన్సిలర్లు సమ్మెట సుధీర్, తుమ్మల రవీందర్,భూక్యా శ్రీలత,వర్ధన్నపేట బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు అబ్బిడి రాజిరెడ్డి,మండల అధ్యక్షుడు ఎద్దు సత్యనారాయణ,టౌన్ అధ్యక్షుడు మైస సురేష్ కుమార్,మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు పత్రి భానుప్రసాద్,మండల మహిళా అధ్యక్షురాలు, ఏఎంసీ డైరెక్టర్ కర్ర మాలతి శ్రీనివాస్ రెడ్డి,మాజీ జెడ్పిటిసి కమ్మగోని ప్రభాకర్ గౌడ్,సీనియర్ నాయకులు మహ్మద్ చోటు,పోశాల వెంకన్న గౌడ్,యూత్ కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షులు కుల్ల యాకాంతం,కీమా నాయక్,శ్రీపాద సతీష్,నాంపల్లి యాదగిరి,నాంపల్లి రవీందర్,మహిళ నాయకురాలు తీగల సునీత,పాక సుజాత, లింగం రజిత రెడ్డి, తారాభాయి,వివిధ గ్రామాల గ్రామ శాఖ అధ్యక్షులు, సీనియర్ నాయకులు,కార్యకర్తలు,తదితరులు పాల్గొన్నారు.

# వైభవంగా కాంగ్రెస్ సేవా దళ్ జిల్లా అధ్యక్షులు మోహన్ పెళ్లిరోజు వేడుకలు



వర్ధన్నపేట.జనవరి21(మేజర్ న్యూస్ సూర్య)కాంగ్రెస్ పార్టీ సేవా దళ్ వరంగల్ జిల్లా అధ్యక్షులు నకరకంటి మోహన్ సంధ్య దంపతుల పెళ్లిరోజు వేడుకలను వైభవంగా నిర్వహించారు.మంగళవారం హనుమకొండలోని కాంగ్రెస్ సేవా దళ్ జిల్లా అధ్యక్షులు మోహన్ నివాసంలో ఏర్పాటు చేసిన 29వ పెళ్లిరోజు వేడుకలలో భాగంగా సంధ్య మోహన్ దంపతులు కుటుంబ సభ్యులు,బంధువుల నడుమ కేక్ కోసి వేడుకలు జరుపుకున్నారు.ఈ సందర్భంగా మోహన్ సంధ్య దంపతులను తెలంగాణ గౌడ సంఘం రాష్ట్ర అధ్యక్షులు బోనగాని యాదగిరి గౌడ్ ఆధ్వర్యంలో పలువురు గౌడ సంఘం నాయకులు శాలువా కప్పి సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం మిఠాయిలు పంచి సంబరాలు జరుపుకున్నారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ గౌడ సంఘం ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షులు మార్క రవి గౌడ్,జానీ,బుర్ర శ్యామ్ గౌడ్,మోహన్ కుమార్తె నకరకంటి నందిని,తదితరులు పాల్గొన్నారు.

## అర్హులందరికీ ప్రభుత్వ పథకాలు







తరిగొప్పుల జనవరి 21 మేజర్ న్యూస్ (సూర్య) తరిగొప్పుల మండలంలోని అంకుషాపూర్ , జాల్ బాయ్ తండా , అబ్దుల్ నాగారం, అక్కరాజు గ్రామాలలోని గ్రామపంచాయతీ ఆవరణలో ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలలో భాగంగా మంగళవారం రోజున ప్రజా పాలన ప్రత్యేక గ్రామసభ సమావేశం ఎర్పాటు చేశారు ఇట్టి కార్యక్రమాన్ని ఉద్దేశించి అధికారులు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఆరు గ్యారెంటీ ల అమలులో భాగంగా నాలుగు పథకాలైన కొత్త రేషన్ కార్డులు, రైతు భరోసా, ఇందిరమ్మ ఇండ్లు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాలను గ్రామస్థాయిలో అమలుపరచి గ్రామంలోని అర్హులైన జాబితా గ్రామ సభలో ప్రత్యేక అధికారుల పర్యవేక్షణ లో చదివి వినిపించారు. ఈ కార్యక్రమంలో క్లస్టర్ ఆఫీసర్ గౌరవ తహసిల్దార్ %వీ%. నాగేశ్వర చారి పాఠశాల ప్రధానోపాధ్యాయులు అనిల్ కుమార్ రెడ్డి పంచాయతీ కార్యదర్శి ఆమనగంటి మహేందర్, గ్రామపంచాయతీ కార్యదర్శి రాజేందర్ మండల స్పెషల్ ఆఫీసర్ రాణా ప్రతాప్ సింగ్ క్లస్టర్ ఆఫీసర్ ఎంపీడీవో దేవేందర్ రెడ్డి టి ఎ మహేష్ జూనియర్ అసిస్టెంట్ జ్యోతి %ూజుూ% రేష్మా ,%ూచీవీ% అన్నపూర్ణ ఇందిరమ్మ కమిటీ సభ్యులు అంగన్వాడీ టీచర్స్ ఆశ వర్కర్లు మహిళా మండలి సభ్యులు రైతు విభాగం సభ్యులు మహిళా మండలి సభ్యులు యూత్ విభాగం సభ్యులు గ్రామపంచాయతీ సిబ్బంది , గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# గ్రామ సభల్లో గందరగోళం

గ్రామాల వారిగా డ్రాఫ్ట్ లిస్ట్.. కొత్త దరఖాస్తులు









### ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డుల కోసం నిలదీతలు

### డ్రాఫ్ట్ లిస్ట్ చదివి వినిపించిన అధికారులు

### అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేసిన గ్రామస్తులు

భీమదేవరపల్లి, జనవరి 21(మేజర్ న్యూస్ సూర్య):ప్రభుత్వ పథకాలకు లబ్ధిదారుల ఎంపిక కోసం మండల వ్యాప్తంగా జరుగుతున్న గ్రామసభలు గందరగోళం మధ్య కొనసాగుతున్నాయి. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేయనున్న నాలుగు పథకాలకు గ్రామ సభల్లో దరఖాస్తుల స్వీకరణ, లబ్ధిదారుల ఎంపిక కోసం నిర్వహిస్తున్న సభల్లో ప్రజలు, అధికారుల మధ్య తీవ్ర వాగ్వాదం చోటుచేసుకుంది. హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలంలోని పలు గ్రామాల్లో మంగళవారం కొత్త రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రైతు భరోసా పథకాల లబ్ధిదారుల ఎంపిక కోసం గ్రామసభలు నిర్వహించారు. మండలంలోని భీమదేవరపల్లి, కొప్పూరు గ్రామంలో ప్రజా పాలన పేరిట అధికారులు చేపట్టిన గ్రామసభ రసాభాసగా మారింది. మండల ప్రత్యేక అధికారి, అడిషనల్ డిఆర్డిఓ శ్రీనివాస్ ఆధ్వర్యంలో గ్రామసభను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా అధికారులు లబ్ధిదారుల ఎంపిక కు సంబంధించిన డ్రాఫ్ట్ లిస్టును చదివి వినిపించారు. అందులో పేర్లు లేని వారు అధికారులను ప్రశ్నించడంతో గందరగోళం నెలకొంది. ప్రధానంగా ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డుల జాబితాలో తమ పేరు లేదని గ్రామస్తులు ఆందోళన వ్యక్తం చేశారు. ఈ మేరకు పేర్లు లేని వారు మరోసారి దరఖాస్తులు చేసుకోవాలని అధికారులు సూచించారు.

భీమదేవరపల్లి మండలంలోని 7 గ్రామాల సభల్లో అధికారులు వినిపించిన డ్రాప్ లిస్ట్ ఈ విధంగా ఉంది. భీమదేవరపల్లి గ్రామంలో రేషన్ కార్డుల కోసం దరఖాస్తులు 68, డ్రాఫ్ట్ లిస్ట్ 52, ఇందిరమ్మ ఇండ్ల కోసం దరఖాస్తులు 125, డ్రాఫ్ట్ లిస్ట్ 227, రైతు భరోసా కోసం దరఖాస్తులు 06, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా దరఖాస్తులు 116, డ్రాఫ్ట్ లిస్ట్ 109, బొల్లోనిపల్లి గ్రామంలో రేషన్ కార్డుల కోసం దరఖాస్తులు 14, డ్రాఫ్ట్ లిస్టు 18, ఇందిరమ్మ ఇండ్ల డ్రాఫ్ట్ లిస్టు 89, రైతు భరోసా (నిల్), ఇందిరమ్మ ఆత్మీయ భరోసా డ్రాఫ్ట్ లిస్ట్ 02, గాంధీనగర్ గ్రామంలో రేషన్ కార్డుల కోసం 65 దరఖాస్తులు, డ్రాప్ లిస్ట్ 23, ఇందిరమ్మ ఇండ్లు 40, డ్రాఫ్ట్ లిస్ట్ 290, రైతు భరోసా (నిల్) ఇందిరమ్మ ఆత్మీయ భరోసా 12, డ్రాఫ్ట్ లిస్ట్ 57, కొప్పూరు గ్రామంలో రేషన్ కార్డులు 88, డ్రాఫ్ట్ లిస్టు 67, ఇందిరమ్మ ఇండ్లు 56, డ్రాఫ్ట్ లిస్టు 237, రైతు భరోసా 09, డ్రాఫ్ట్ లిస్ట్ 12, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా 61, డ్రాఫ్ట్ లిస్ట్ 66, కొత్తకొండ గ్రామంలో రేషన్ కార్డులు 169, డ్రాఫ్ట్ లిస్ట్ 98, ఇందిరమ్మ ఇండ్లు 87, డ్రాఫ్ట్ లిస్ట్ 432, రైతు భరోసా (నిల్), ఇందిరమ్మ ఆత్మీయ భరోసా 61, డ్రాఫ్ట్ లిస్టు 57, రాంనగర్ గ్రామంలో రేషన్ కార్డులు 32, డ్రాఫ్ట్ లిస్టు 45, ఇందిరమ్మ ఇండ్లు 13, డ్రాఫ్ట్ లిస్టు 145, రైతు భరోసా 01, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా 17, డ్రాఫ్ట్ లిస్ట్ 66, రసూల్ పల్లి గ్రామంలో రేషన్ కార్డులు 21, డ్రాఫ్ట్ లిస్టు 38, ఇందిరమ్మ ఇండ్లు 11, డ్రాఫ్ట్ లిస్ట్ 105, రైతు భరోసా (నిల్), ఇందిరమ్మ ఆత్మీయ భరోసా 01, డ్రాఫ్ట్ లిస్ట్ 24 వచ్చినట్లు అధికారులు తెలిపారు. ఇందులో ఎంపీడీవో వీరేశం, ఎమ్మార్వో ప్రవీణ్ కుమార్, వ్యవసాయ విస్తరణ అధికారి పద్మ, వివిధ గ్రామాల పంచాయతీ కార్యదర్శులు, ఏ ఈ ఓ లు పాల్గొన్నారు.

# మానవాళి శ్రేయస్సుకై శ్రమించిన విప్లవకారుడు లెనిన్

## సిపిఐ జిల్లా కార్యదర్శి కర్రె బిక్షపతి

కాజీపేట, జనవరి 21, మేజర్ న్యూస్ సూర్య, సకల మానవాళి కష్టాలను చూసి వారి కన్నీళ్ళకు మూలమైన పెట్టుబడిదారి వ్యవస్థను రూపుమాపడం కోసం విరామం ఎరుగక విశ్రమించి విప్లవకారుడు లెనిన్ అని సిపిఐ జిల్లా కార్యదర్శి కర్రె బిక్షపతి అన్నారు. మంగళవారం హనుమకొండ జిల్లా కాజీపేట మండలం మడికొండలోని రావి నారాయణరెడ్డి కాలనీలో లెనిన్ 101 వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలవేసి సిపిఐ ఆధ్వర్యంలో ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన కర్రె బిక్షపతి మాట్లాడుతూ లెనిన్ సమాజాన్ని మార్చాలని, అంతరాలు లేని సమ సమాజం కోసం కృషి చేయాలని, సామ్రాజ్యవాదాన్ని రూపుమాపి సోషలిస్టు వ్యవస్థను స్థాపించాలని అహర్నిశలు కృషిచేసిన మహనీయుడని అన్నారు. ప్రపంచంలో కారల్ మార్క్స్, ఎంగెల్స్ కమ్యూనిస్టు సిద్ధాంతాన్ని ఆచరణలో చూపి రష్యాలో ప్రభుత్వాన్ని ఏర్పాటు కు కృషి చేసిన లెనిన్ సేవలు మరువలేనివని అన్నారు. ఎన్నో సవాళ్లను అధిగమించి విప్లవ కార్యచరణకు పూనుకున్న మహా వ్యక్తి లెనిన్ అని, విప్లవ విశ్వాసంతో కొనసాగి దాన్ని అధిగమించిన వాడని అన్నారు.



ప్రభుత్వం అణచివేత చర్యలను తట్టుకోలేక అనేకమంది ఇబ్బందులు గురవుతున్నా ప్రజలకు ధైర్యం చెప్పి కార్యకర్తలకు ముందు చూపుతో ధైర్యాన్ని కల్పించిన లెనిన్ మానవాళి శ్రేయస్సుకోసం విరామం ఎరుగక శ్రమించిన విప్లవకారుడుగా ప్రపంచ మానవాళికి ఒక దిక్సూచిగా నిలిచాడని అన్నారు. ఒక ఉపాధ్యాయుడిగా సామ్రాజ్యవాదాన్ని వలసవాదాన్ని ఎదుర్కొనుటకు ప్రజలకు ఏ కష్టం వచ్చినా మనదిగా భావించి వారికి సహకారం అందించాలని, వారికి అండగా నిలబడి రైతాంగానికి కార్మికులకు అన్ని వర్గాల ప్రజలకు అండగా ఉంటూ ధైర్యం చెప్పిన మహానేత లెనిన్ అని, ఆయన ఆశయ సాధన కోసం ప్రజలను చైతన్యం చేస్తూ ముందుకు సాగాలని కోరారు. ఈ కార్యక్రమానికి సిపిఐ మండల కార్యదర్శి మునగాల బిక్షపతి అద్యక్షత వహించగా జిల్లా సహాయ కార్యదర్శి మద్దెల ఎల్లేష్, జిల్లా కౌన్సిల్ సభ్యులు మాలోతు శంకర్ నాయక్, రాస మల్ల దీన, పద్మ , సత్యలక్ష్మి ,కమల, రాజేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

# గ్రామ సభ రసాభాస





పర్వతగిరి.జనవరి21(మేజర్ న్యూస్ సూర్య)పర్వతగిరి మండల పరిధిలోని అనంతారం గ్రామంలో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన నాలుగు సంక్షేమ పథకాలు లబ్దిదారులందరికి అందాలనే ఉద్దేశం తో గ్రామ సభను నిర్వహించారు గ్రామసభలో రసాబాస నెలకొంది లబ్ధిధారుల ఎంపిక విషయంలో అవకతవకలు జరిగాయి అని ఇండ్లు తిరగకుండా సర్వే ప్రక్రియను గ్రామ సచివాలయ కార్యాలయంలో ఫ్యాన్ల క్రింద కుర్చోని లబ్దిదారుల లిస్ట్ తయారు చేయడం ఏమిటి? అని గ్రామస్థులు గోడవకు దిగడంతో గందరగోళం పరిస్థితి ఏర్పడింది అధికారులకు, గ్రామస్తులకు మధ్య వాగ్వాదం చోటుచేసుకుంది.గ్రామ సచివాలయ అధికారులు నిమ్మకు నీరెత్తినట్టు వ్యవహారించే తీరు స్థానికులకు అగ్రహానికి గురైయైన పరిస్థితి ఏర్పడింది ప్రభుత్వం అందజేస్తున్న సంక్షేమ పథకాలలో అనర్హులను ఎంపిక చేస్తున్నారని.

అర్హులను ఎంపిక చేయడంలో అధికారులు వివక్ష చూపుతున్నారని అధికారులతో వాగ్వాదానికి దిగిన గ్రామ ప్రజలు.ప్రజా పాలనలో దరఖాస్తు చేసుకున్న మాకు సంక్షేమ పథకాలలో అవకాశం కల్పిస్తలేరని ఆవేదన వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా డిపిఓ కల్పన మాట్లాడుతూ దరఖాస్తుల స్వీకరణ ప్రక్రియ నిరంతరం కొనసాగుతుంది. ఇందులో ఎవరు ఆందోళన పడొద్దు. అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందజేస్తామని తెలిపారు.అనంతరం స్పెషల్ అధికారి జోక్యం చేసుకుని గ్రామస్తులను శాంతింప జేశారు.కోత్త దరఖాస్తు ఫారమ్ లను స్వీకరించారు ఈ కార్యక్రమంలో స్థానికులు తదితరులు పాల్గొన్నారు

## రాష్ట్ర ఒలంపియాడ్ కు విద్యార్థి ఎంపిక



భీమదేవరపల్లి, జనవరి 21(మేజర్ న్యూస్ సూర్య): హనుమకొండ పింగిలి కాలేజీలో జిల్లా స్థాయి ఒలంపియాడ్ ఇంగ్లీష్ టెస్ట్, ఎంపికలు మంగళవారం నిర్వహించారు. ఈ టెస్ట్ లో 14 మండలాల్లోని పాఠశాల విద్యార్థులు పాల్గొన్నారు. స్టేట్ లెవెల్ ఒలంపియాడ్ పోటీలకు భీమదేవరపల్లి మండలం గట్లనర్సింగాపూర్ ప్రభుత్వ పాఠశాల 9వ తరగతి విద్యార్థిని బొంతల సృజన అర్హత సాధించింది. జిల్లా స్థాయిలో స్ట్రీమ్ వన్ విభాగం కింద ద్వితీయ బహుమతి అందుకున్నారు. శిక్షణనిచ్చిన ఇంగ్లీష్ టీచర్ శ్రీనివాస్ ను పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు భాగ్యలక్ష్మి ప్రత్యేకంగా అభినందించారు.

# మత విద్వేషం లేని సమాజ స్థాపనే రాజ్యాంగ నిర్మాతల ధ్యేయం




### విశ్రాంత ఐపీఎస్, సిఆర్ఐఐ

### జాతీయ అధ్యక్షులు డాక్టర్ కె. బాబురావు

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, జనవరి 21,మేజర్ న్యూస్ (సూర్య ):మహబూబాబాద్ లోని యేసు క్రీస్తు ప్రార్థన మందిరంలో, సి ఆర్ ఐ ఐ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు పాస్టర్ క్రిస్టఫర్ డేవిడ్ ఆధ్వర్యంలో జరిగిన పాస్టర్లు లీడర్ల సమావేశంలో డాక్టర్ కె. బాబురావు (విశ్రాంత అదనపు డీజీపీ, సి.ఆర్.ఐ.ఐ జాతీయ అధ్యక్షులు) ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, క్రైస్తవులను మత మార్పిడి వాదులుగా చిత్రీకరించి, వారిపై దాడులు చేయడం భారత రాజ్యాంగం కల్పించిన వ్యక్తిగత స్వేచ్ఛకు భంగం కలిగించడమేనని, ఇది ఆర్టికల్ 21కు పూర్తిగా వ్యతిరేకమని ఆందోళన వ్యక్తం చేశారు. ఆర్టికల్ 25 ప్రకారం ప్రతి పౌరుడికి మత స్వేచ్ఛ హామీ ఇచ్చిన దేశంలో, మత మార్పిడి నిరోధక చట్టాల అమలుకు నైతికత లేదని స్పష్టం చేశారు.చర్చిలు కూల్చడం, క్రైస్తవులను భయపెట్టడం, హింసించడం వంటి ఘటనలు సమాజంలో అనిశ్చితిని సృష్టిస్తున్నాయని, ఇది ప్రజాస్వామ్యానికి పెనుముప్పుగా మారిందని అన్నారు. దళితులకు మత స్వేచ్ఛను నిరాకరించిన 1950 రాష్ట్రపతి ఉత్తర్వును రద్దు చేయడానికి పోరాడాల్సిన అవసరాన్ని గుర్తుచేశారు. రాజ్యాంగ విలువలు మరియు మానవ హక్కుల పరిరక్షణ కోసం ప్రతి పౌరుడి బాధ్యతను గుర్తుచేసిన ఆయన, క్రీస్తును నమ్మిన దళితులపై అనేక వివక్షలు జరుగుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. మత మార్పిడి నిరోధక చట్టాల వెనుక వర్ణధర్మం అమలుకై జరుగుతున్నదని ఆయన ఆరోపించారు.న్యాయపరమైన చర్యల కోసం గ్రామీణ స్థాయి నుంచి ఉద్యమ నిర్మాణం ప్రారంభమైందని, సుప్రీం కోర్టులో వ్యాజ్యమాడాల్సిన అవసరాన్ని ప్రస్తావించారు. దళితుల మత స్వేచ్ఛపై నియమించిన జస్టిస్ బాలకృష్ణన్ కమిషన్ కు విస్తృతంగా విజ్ఞాపన పత్రాలు సమర్పించాలని పిలుపునిచ్చారు.ఈ సమావేశంలో మాజీ కార్యదర్శి ఫ్రాంక్లిన్ సుధాకర్, సీనియర్ జర్నలిస్ట్ మరియు సామాజిక రాజకీయ విశ్లేషకులు డాక్టర్ పులుగుజ్జు సురేష్, ప్రొఫెసర్ జేజే థామస్,మహబూబాబాద్ జిల్లా అధ్యక్షుడుఎం. క్రిస్టోఫర్ ఉపాధ్యక్షుడు రాజశేఖర్ జనరల్ సెక్రెటరీకర్ణాకర్ జాయింట్ సెక్రెటరీస్టీవెన్ ట్రెజరర్ పృథ్వీరాజ్, జాయింట్ ట్రెజరర్ తీగల ప్రేమ్ సాగర్, చందు, వెంకటేశ్వర్లు, విక్టర్, రామకృష్ణ, మండలాల ఇన్చార్జీలు నవీన్ కుమార్, కేసముద్రం మండలం, శోభన్ బయ్యారం మండలం, సంపత్ కుమార్ గూడురు మండలం, శ్రీనివాస్ డోర్నకల్ మండలం, రమేష్ కురవి, మోజెస్ చిన్న గూడూర్, బుచ్చి రామ్ నాయక్ మహబూబాద్ మండలం, జాన్ పాల్ గార్ల మండలం, సుశీల్ నెల్లికుదురు మండలం, జాన్సన్ తొర్రూర్ మండలం, సోలోమోన్ మరిపెడ మండలం, జాషువా పెద్ద వంగర, ఎం పాల్ రాజ్ కొత్తగూడ మండలం, నవీన్ గంగారం మండలం, ప్రశాంత్ పాల్ సిరోలు మండలం, జోసఫ్ ఇనుగుర్తి మండలం, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాపాలన గ్రామ సభల్లో గందరగోళం

### ప్రభుత్వ అధికారులకు అర్థం గాని ప్రజాపాలన సంక్షేమ పథకాలు.







నర్సింహులపేట,జనవరి21 సూర్య మేజర్ న్యూస్. ప్రజాపాలన గ్రామసభలలో గందరగోళం, ప్రభుత్వ అధికారులకు అర్థం కాని ప్రజా పాలన సంక్షేమ పథకాలు. మండలంలోని వివిధ గ్రామాలలో ప్రజా పాలన గ్రామసభల్లో రైతు భరోసా,రేషన్ కార్డులు,ఇందిరమ్మ ఇండ్లు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా కార్యక్రమాలు అధికారులు,ప్రజల మధ్య వాగ్వాదం చోటుచేసుకుంది. మండల కేంద్రంతో పాటు వివిధ గ్రామాల్లో ఏర్పాటు చేసిన గ్రామసభల్లో అర్హులకు కాకుండా సంక్షేమ పథకాలు అనర్హులకు అందజేశారని గ్రామస్తులు నిలదీశారు.దీంతో అధికారుల దగ్గరకు సరైన సమాధానం లేకపోవడంతో చర్చనీయంగా మారింది.ప్రజాపాలనలో దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారులకు న్యాయం జరగలేదని గొడవకు దిగారు.గవర్నమెంట్ జాబ్ ఉన్నవారికి కొత్త రేషన్ కార్డులు ప్రకటించడంతో గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేశారు.కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడానికి అహర్నిశలు కృషి చేసిన కార్యకర్తలను విస్మరించడం పట్ల మండలంలోని గ్రామాల కాంగ్రెస్ పార్టీ నేతలు ఆగ్రహం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో స్పెషల్ ఆఫీసర్ ప్రేమ్ కుమార్, తహసిల్దార్ నాగరాజు, ఎంపీడీవో మాధవి, ఎంపీ ఓ యాకయ్య, ఏపీవో ప్రదీప్, ఏవో వినయ్ కుమార్, ఏ ఈ ఓ బాబు, వివిధ గ్రామాల కార్యదర్శిలు వెంకటేశ్వర్లు, సుధాకర్ వివిధ గ్రామాల కారోబార్లు వివిధ గ్రామాల ప్రజలు, కాంగ్రెస్ బిఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఈ జాబితాలు తుది జాబితాలు కావు గ్రామ సభలోనే తుది జాబితా రూపొందించబడుతుంది











### వరంగల్ ఉమ్మడి జిల్లా ప్రత్యేక అధికారి వినయ్‌కృష్ణారెడ్డి ఐఏఎస్

### ధర్మసాగర్ మండలంలో గ్రామసభలు సక్సెస్

ధర్మసాగర్ జనవరి 21 (మేజర్ న్యూస్) ధర్మసాగర్ మండలంలోని వివిధ గ్రామాల్లో అధికారులు నిర్వహించిన ప్రజాపాలన గ్రామసభలు విజయవంతంగా నిర్వహించారు. మండలంలోని తాటికాయల, ముప్పారం గ్రామంలో ప్రత్యేక అధికారి వినయ్ కృష్ణారెడ్డి ఈ గ్రామ సభలను పరిశీలించారు. ఈ సందర్భంగా మండలంలోని ధర్మపురం ధర్మసాగర్ మల్లంపల్లి ఎలుకుర్తి ముప్పారం నారాయణగిరి రాయ గూడెం తాటికాయల గ్రామాల్లో గ్రామ సభలను ఆర్డీఓ రమేష్ రాథోడ్, ఎంపీడీవో అనిల్ కుమార్, ఎమ్మార్వో సదానందం, తదితరు ఉన్నతాధికారులు పరిశీలించారు. రాయగూడెం ముప్పారం గ్రామంలో నిర్వహించిన గ్రామసభల్లో పాల్గొన్న వినయ్ కృష్ణారెడ్డి ప్రజలదేశించి మాట్లాడుతూ ఆయా జాబితాలు తుది జాబితాలు కావని అన్నారు. తుది జాబితాలు గ్రామసభ ఎదుటనే మరోమారు ప్రదర్శిస్తారని మీ పేర్లు ఈ జఫ్ఫా లేనిచో మరోసారి దరఖాస్తు చేసుకోవచ్చని ఆయన అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా నిర్వహిస్తున్న ఈ సభల్లో ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రైతు భరోసా, కొత్త రేషన్ కార్డుల మంజూరి, ఇందిరమ్మ ఇండ్లు పంపిణీ చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం గ్రామసభలు నిర్వహిస్తుందన్నారు. ప్రస్తుతం నిర్వహించిన ఈ సభల్లో ప్రదర్శనకు పెట్టిన జాబితాలు పుదీ జాబితాలు కావని ఆయన తెలిపారు. ఈ జాబితాలో ఆయా లబ్ధిదారులు పేర్లు లేనట్టయితే 26 జనవరి లోపు మరోమారు దరఖాస్తు చేసుకోవాల్సి ఉంటుందని ఆయన అన్నారు. ఈ సందర్భంగా ధర్మసాగర్ మండల కేంద్రానికి చెందిన గ్రామ సభలో ఆర్డీవో రమేష్ రాథోడ్ మాట్లాడుతూ 26 జనవరి వరకు జాబితాలు తుది జాబితాలుగా మారుతాయని ఈ జాబితాలో పేర్లు లేని వారు మరోసారి దరఖాస్తు చేసుకోవాలని కోరారు. ధర్మసాగర్ మండల కేంద్రంలో 82 మా ఎకరాల విస్తీర్ణం మేరకు వ్యవసాయం సాగు చేయని భూమి ఉన్నట్లుగా గుర్తించినట్లు వారు తెలిపారు. వ్యవసాయ తర భూమిగా గుర్తించిన ఆయా రైతుల పేర్లు ఒకవేళ సాగు చేస్తున్నట్లయితే మరో మారు సంబంధిత గ్రామంలో ఏఈఓ లను సంప్రదించి మీ పంటలను చూపించినట్లైతే ఆ జాబితాలో మీ పేర్లు తొలగించబడతాయని ఆర్డీవో తెలిపారు. ఇందిరమ్మ ఇళ్లకు సర్వే నిర్వహించిన సమయంలో లేనివారు నేడు లిస్టులో పేరు లేని వారు సైతం మరో మరో ఇందిరమ్మ ఇల్లు కోసం దరఖాస్తు చేసుకోవచ్చని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా ఎంపీడీవో అనిల్ కుమార్, ఎమ్మార్వో సదానందం లు మాట్లాడుతూ ఈ జాబితాలో పేర్లేనివారు పేర్లు ఉన్నవారు ఎలాంటి ఆంక్షలు అయిన తెలియజేయవచ్చని ఈ జాబితాలో ఉన్నవారు మాత్రమే ఫైనల్ కాదని అన్నారు. మరో మారు అధికారులు గ్రామంలో పర్యటించి మీరు తెలియజేస్తున్న అభ్యంతరాలను మరో మారు అధికారులుగా తమ పరిశీలిస్తామని ఆయన హామీ ఇచ్చారు. ఈ నాలుగు పథకాలను రాష్ట్ర ప్రభుత్వం నిర్విరామంగా కొనసాగిస్తుందని వారు తెలియజేశారు. ప్రస్తుతం అర్హత గల సభ్యులందరూ ఏ పథకం కింద లబ్ధి పొందాలనుకుంటున్నారో ఆ పథకానికి మరో మారు దరఖాస్తు చేసుకోవాల్సిందిగా అధికారులు కోరారు.

**ధర్మసాగర్ ఇందిరమ్మ ఇండ్ల లిస్టు రద్దు చేయాలి**

ధర్మసాగర్ మండల కేంద్రంలో చదివి వినిపించిన ఇందిరమ్మ ఇండ్ల లిస్టును రద్దు చేయాలని ఇందిరమ్మ ఇండ్ల కమిటీ సభ్యులు, కాంగ్రెస్ నాయకులు మాజీ సర్పంచ్ ఎర్రబెల్లి శరత్ చంద్రప్రసాద్, మాజీ ఉపసర్పంచ్ లు వెంకటరెడ్డి, బొడ్డు అరుణకుమారి, మాజీ పిఏసిఎస్ డైరెక్టర్ బొడ్డులెనిన్, మాజీ ఎంపీటీసీ జాలిగపు లక్ష్మి లు తీవ్రంగా వ్యతిరేకించారు. ఈ ముసాయిదా జాబితాను తక్షణమే రద్దు పరచి నూతన జాబితాను రూపొందించాలని వారు కోరారు. ఇండ్ల సమస్యతో పాటు ప్రతి పథకంపై గ్రామస్తులు తీవ్ర అభ్యంతరాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల్లోని అన్ని రాజకీయ పార్టీల నాయకులు, కార్యకర్తలు, మాజీ ప్రజా ప్రతినిధులు, గ్రామస్తులు పెద్ద ఎత్తున పాల్గొనడంతో ఆయా గ్రామాల్లో అధికారులకు తలనొప్పిగా మారింది.

# గిరగాని శ్రీనివాస్ కు ఘన సన్మానం



నెక్కొండ,జనవరి 21: నెక్కొండకు చెందిన సీనియర్ పాత్రికేయులు గిరగాని శ్రీనివాస్ గౌడ్ టియుడబ్ల్యూ జె వరంగల్ జిల్లా జాయింట్ సెక్రటరీగా ఎన్నికైన సందర్భంగా నెక్కొండ మండల కేంద్రంలో మంగళవారం ఘనంగా సన్మానించారు.నెక్కొండ ప్రియదర్శని క్లబ్ కన్వీనర్ చల్ల రఘోత్తం రెడ్డి ఆధ్వర్యంలో సీనియర్ జర్నలిస్టు శ్రీనివాస్ గౌడ్ సన్మాన కార్యక్రమం జరిగింది గత 30 సంవత్సరాల నుండి విలేకరి వృత్తికే అంకితమై ఎన్నో విధాలుగా నెక్కొండ అభివృద్ధికి పాటుపడే శ్రీనివాస్ గౌడ్ కు జిల్లా స్థాయిలో పదవి రావడం చాలా సంతోషంగా ఉందన్నారు. భవిష్యత్తులో మరెన్నో పదవులు అధిరోహించాలని ఆశాభావం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో ప్రియదర్శిని క్లబ్ అధ్యక్షులు బండా రంజన్ రెడ్డి, క్లబ్ కో కన్వీనర్ గోరంట్ల వెంకటనారాయణ, జర్నలిస్టు కాదురు సాంబయ్య, ప్రియదర్శని క్లబ్ గౌరవ సభ్యులు నేతుల సారంగపాణి, మూసిని సారయ్య, మనం ఏకాంతం, పొట్లపల్లి వీరస్వామి, తాళ్ల పెల్లి భాస్కర్, చల్ల కమలాకర్ రెడ్డి, మురుకుంట్ల రమేష్, డాక్టర్ అల్లి యాదగిరి, రామారావు భద్రయ్య, ముంజ జనార్ధన్, కీర్తి వెంకటేశ్వర్లు, చల్లారామిరెడ్డి, జమ్ముల వీరయ్య, గడ్డం శ్రీనివాస్, రవీందర్ రెడ్డి , ఎస్కే లాల్ టైలర్ తదితరులు పాల్గొన్నారు.